నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 30 నవంబర్ 2025 13 పేజీలు
సూర్య 19వ వసంతంలోకి


## ముగిసిన తొలివిడత

# పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

### - డిసెంబర్ 11న పోలింగ్, ఫలితాలు

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో జరుగనున్న తొలివిడత పంచాయతీ ఎన్నికల కోసం నామినేషన్ల స్వీకరణ గడువు ఇవాల్టితో అధికారికంగా ముగిసింది. ఈ దశలో రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులు తమ నామినేషన్లను వేగంగా సమర్పించగా, ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఇందులో ఎన్నికల నియమావళికి అనుగుణంగా దాఖలైన పత్రాలను వర్తమాన అధికారులు సమీక్షించనున్నారు. ఆపై సోమవారం రోజున అప్పీలు స్వీకరణ నిర్వహించబడుతుంది. సంబంధిత అభ్యర్థులు తమ అభ్యంతరాలు, వివరణలు సమర్పించే అవకాశం



ఉంటుంది. తదుపరి డిసెంబర్ 3న పోటీలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను అధికారికంగా ప్రకటించ నున్నారు. డిసెంబర్ 11న మొదటి విడత పంచాయతీ ఎన్నికలు నిర్వహించబడతాయి. అదే రోజు ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను వెలువ రించ నున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. పంచాయతీ రాజ్ వ్యవస్థలో కీలకమైన ఈ ఎన్నికలు గ్రామ స్థాయి పాలనలో కీలక మార్పులకు దారితీయనున్నాయని అధికారులు భావిస్తున్నారు.

# డంపింగ్ యార్డు తరలింపునకు చర్యలు

### - వ్యర్థాల రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు
### - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**సూర్య ధర్మపురి**

మండల కేంద్రంలోని గోదావరి ఒడ్డున ఉన్న డంపింగ్ యార్డు సమస్యపై సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో పాటు, హైదరాబాదు నుండి ప్రత్యేక రీసైక్లింగ్ నిపుణులను పిలిపించి డంపింగ్ యార్డు పరిస్థితిని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం గోదావరి ఒడ్డున ఉన్న డంపింగ్ యార్డును పూర్తిగా తరలించే దిశగా ప్రభుత్వం యోచిస్తోందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆధునిక రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నియమావళి ముగిసిన వెంటనే శాఖాధికారులు, ప్రజాప్రతి నిధులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, అమలు చర్యలను ఖరారు చేస్తామని స్పష్టం చేశారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి పేర్కొన్నారు. పుష్కరాల ఏర్పాట్లు హడావిడిగా కాకుండా, ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్రంగా పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా శివరేజి ప్లాంట్ ఏర్పాటు పనులు కూడా ప్రగతి దశలో ఉన్నాయని చెప్పారు. డంపింగ్ యార్డు మార్పు, రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కోసం ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం వెనుకాడదని మంత్రి స్పష్టం చేశారు. ధర్మపురిలో డిగ్రీ కళాశాల మంజూరు కాగా జూన్ నెల నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. మండలంలో పోస్ట్ మార్టం యూనిట్‌ను, సంస్కృత ఆంధ్ర కళాశాల ప్రారంభానికి సైతం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంఘనపట్ల దినేష్, పట్టణ అధ్యక్షులు చీపిరి శెట్టి రాజేష్, నాయకులు జక్కు రవీందర్, షబ్బీర్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి పునరుద్ధరణ పనులను త్వరగా పూర్తి చేయండి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య గోదావరిఖని:**

ఇక్కడి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను డిసెంబర్ 31 లోగా పూర్తి అయ్యేలా చూడాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని రామగుండం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం జనరల్ ఆసుపత్రిలో చేపట్టిన పునరుద్ధరణ పనులు డిసెంబర్ 31 నాటికి పూర్తి కావాలని, ఆసుపత్రి వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న (మిగతా 2లో)



# మహేష్ గౌడ్ వ్యాఖ్యల వెనుక రేవంత్ రెడ్డి హస్తం

### - టిపిసిసి చైర్మన్‌పై బోయిన్పల్లి వినోద్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు
### - సిరిసిల్లలో ఘనంగా దీక్షా దివస్




**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తం ఉందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన రోజును పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ భవన్లో ఘనంగా దీక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ప్రకటించడంలో ఆలస్యం చేసినందుకు వందలాది మంది యువకులు బలిదానాలు చేసుకున్నారన్నారు. ఈ విషయంపై స్పందిస్తూ నాటి యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీని బలి దేవత అంటూ సంబోధించింది మీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న విషయం గుర్తెరగాలి అంటూ మహేష్ కుమార్ గౌడ్కు చురకలు అంటించారు. ప్రత్యేక రాష్ట్రం ప్రకటించినందుకు సోనియా గాంధీకి కుటుంబ సభ్యులతో సహా ధన్యవాదాలు తెలిపిన గొప్ప మనిషి కేసీఆర్ అని కొనియాడారు. భారత స్వతంత్రం కోసం మహాత్మా గాంధీ దిండి (మిగతా 2లో)




గా॥ శ్రీమతి శ్రీ ముల్కల కాంతయ్య- జయశీల ప్రసన్న గారు
సాయుధ దళ సబ్-ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు,
పోలీసు కమీషనరేట్ హెడ్‌క్వార్టర్స్- కరీంనగర్.
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలతో. . .

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

దాదాపు42సం॥లుగా హోంశాఖలోని సాయుధ దళ విభాగంలో చిత్తశుద్ధి, అంకితభావంతో ఉత్తమ సేవలందించి, అందరి మన్ననలు పొందిన మా మార్గదర్శకులు, ఉద్యోగ జీవితంలో మచ్చలేని అధికారిగా ప్రజాదీవెనలందుకొన్న మానవతావాది, నీతి, నిజాయితీ, పారదర్శకతతో సేవలందించిన మా నాన్నగారైన గా॥శ్రీ ముల్కల కాంతాయ్య గారు రిజర్వు సబ్-ఇన్స్‌పెక్టర్‌గా పోలీస్ హెడ్‌క్వాటర్స్ కరీంనగర్‌లో విధులు నిర్వహిస్తూ 2025 నవంబర్ 30వ తేదీన ఉద్యోగ విరమణ చేస్తున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు. వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని భగవంతున్ని కోరుకుంటున్నాము.

కూతురు-అల్లుడు: ఉండింటి ప్రత్యూష-రాజు
కూతురు-అల్లుడు: దంమల్ల ప్రత్యూష-దేవరాజు
కూతురు-అల్లుడు: మెంగు అనూష్-ఎటెల్
కుమార్తెలు: ముల్కల మనీషా, నేహా, యాకోలియా
మనుమలు మరియు మనుమరాండ్లు

సాయుధ దళ అధికారులు, సిబ్బంది, పోలీసు కళాకారుల బృందం, కుటుంబసభ్యులు మరియు బంధు మిత్రుల అభినందనలతో...

# ఏకగ్రీవాలు ప్రజాస్వామ్య ప్రక్రియకు ఆటంకం

**- రూ. 30 లక్షలకు సర్పంచ్ పదవి ఏకగ్రీవం! - ఏకగ్రీవాలు రాజ్యాంగ బద్ధమేనా? - పంచాయితీ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు**

**సూర్య - మానకొండూర్**

ఎన్నికలలో పోటీ లేనప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థ బలహీనపడుతుంది. ఎన్నికల ద్వారా ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియను ఇది నిరోధిస్తుంది, కాబట్టి ఏకగ్రీవాలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉన్నాయని చెప్పవచ్చు. ఏకగ్రీవాలు ఎవరికైనా అధికారం లభించినప్పుడు, మిగిలిన వారి ఓటు విలువ తగ్గిపోతుంది. దీనివల్ల ప్రజలకు సరైన ప్రతినిధ్యం లభించదు. చాలా సందర్భాలలో, ఏకగ్రీవాలు ప్రజాస్వామ్య సూచికలో క్షీణతకు దారితీస్తాయి. ఇది పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు ప్రజల భాగస్వామ్యాన్ని తగ్గిస్తుంది.మానకొండూరు మండలంలోని వివిధ గ్రామాలలో కొందరు నాయకులు ఏకగ్రీవాల పేరుతో ప్రజలకు ప్రజాస్వామ్యానికి దూరం చేసి, ప్రజాస్వామ్య వ్యవస్థనే అపహాస్యం చేస్తున్నారు. గ్రామాలలో గుడి, బడి, ఇతర అభివృద్ధి పనుల పేరుతో ఎన్నికలలో నిలబడే అభ్యర్థులను ఒకచోట చేర్చి పెత్తందారులు ధనవంతులు సర్పంచ్ పదవికి వేలం పాట వేస్తున్నారు.ఏకగ్రీవంతో కులం, డబ్బు ప్రతిపాదికన కేవలం పెత్తందారులకు, ధనవంతులకు మాత్రమే రాజకీయ అవకాశం దక్కనుంది.మానకొండూర్ మండలంలో 29 గ్రామ పంచాయితీలు ఉండగా,నేటి నుండి నామినేషన్లు మొదలు కానున్నాయి.సర్పంచ్ పదవులకు పోటీ లేకుండా ఏకగ్రీవం చేసే ప్రయత్నాలు జోరందుకున్నాయి.మండలంలోని




ఓ గ్రామంలో సర్పంచ్ పదవి రూ.30 లక్షలకు ఏకగ్రీవం అయినట్లు సమాచారం.ఏకగ్రీవం అయిన గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఇచ్చే రూ.30 లక్షలతో గ్రామంలో అభివృద్ధి, గ్రామంలో బొడ్రాయి పండగకు ఖర్చు చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం.మరో గ్రామంలో మాజీ క్రికెటర్ అయిన ఓ ఎన్ఆర్ఐ సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు స్వగ్రామానికి వచ్చినట్లు తెలిసింది. ఎన్నికల్లో ఏకగ్రీవం చేస్తే గ్రామ అభివృద్ధికి రూ.కోటి నజరానా ప్రకటించినట్లు సమాచారం.గుడి,బడి,ఇతర అభివృద్ధి పనుల పేరుతో అభ్యర్థులను ఒకేచోట సమావేశపరిచి సర్పంచ్ పదవులకు వేలం పాట వేస్తున్నట్లు తెలుస్తుంది.ఏకగ్రీవం అయిన గ్రామం పక్కనే ఉన్న మరో గ్రామంలో సర్పంచ్ అభ్యర్థులు,గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులు సర్పంచ్ పదవిని ఏకగ్రీవం చేసేందుకు సమావేశం అయ్యారు.ముగ్గురు అభ్యర్థులు,గ్రామ పెద్దలు కలిసి ఏకగ్రీవంపై చర్చించగా ఒక అభ్యర్థి ఏకగ్రీవానికి ఒప్పుకోకపోవడంతో చర్చలు విఫలం అయ్యాయట.సర్పంచ్ పదవికి రూ.30 లక్షలతో మొదలైన వేలం పాట రూ.40 లక్షల వరకు పెరిగింది.ముగ్గురు అభ్యర్థులలో ఇద్దరు అభ్యర్థులు సర్పంచ్ పదవికి రూ.40 లక్షలు ఇస్తామని వేలం పాటలో అనడంతో మూడు చీటీలు రాసి డ్రా తీస్తామనడంతో ఒక అభ్యర్థి అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎన్నికల బరిలో నిలబడి ప్రజల ఆశీర్వాదంతో గెలిస్తేనే ఆ గెలుపుకు అర్థం ఉంటుందని,డబ్బులు ఇచ్చి ఏకగ్రీవంగా సర్పంచ్ పదవిని కొనుక్కోవడం ఇష్టం లేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఎన్నికల బరిలో గెలిచినా,ఓడినా గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పి అక్కడి నుండి వెళ్ళిపోయినట్లు తెలియవచ్చింది. ఏకగ్రీవాల పేరుతో కులం,డబ్బు ప్రతిపదికన కేవలం డబ్బున్న నాయకులకు మాత్రమే పదవులు దక్కే అవకాశాలున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.ఎన్నికల ద్వారా ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంది.ఏకగ్రీవాలతో ప్రజలకు నచ్చిన ప్రజాప్రతినిధిని ఎన్నుకునే హక్కు కోల్పోవాల్సి వస్తుందని ఓటర్లు అంటున్నారు.స్థానిక ఎన్నికల్లో ఖర్చుపెట్టి గెలిచిన అభ్యర్థులు స్థానిక సమస్యలపై కృషి చేయకపోగా,అవినీతికి పాల్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వేలం పాటలలో లక్షల రూపాయలు పెట్టి కొనుక్కున్న పదవులతో సర్పంచులు గ్రామాల అభివృద్ధికి ఎలా కృషి చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# మాజీ నక్సలైట్ హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**- వేములవాడ ఇంచార్జ్ డీఎస్పీ నాగేంద్రచారి**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మాజీ పీపుల్స్ వార్ గ్రూప్ దళ కమాండర్ బల్లెపు నరసయ్య ఏ సిద్దయ్య ఏ బాపిరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడు జక్కుల సంతోష్ ని అరెస్ట్ రిమాండ్ చేసినట్లు వేములవాడ ఇంచార్జ్ డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ డిఎస్పీ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపెట్ గ్రామానికి చెందిన బల్లెపు నర్సయ్య ఏ సిద్దయ్య ఏబాపిరెడ్డి అనే వ్యక్తి గతంలో పీపుల్స్ వార్ గ్రూప్‌లో దళ కమాండర్‌గా పనిచేసేవాడు. 1999లో వీర్నపల్లి బస్టాండ్ వద్ద నర్సయ్య సహా దళ సభ్యులు వీర్నపల్లి కి చెందిన అంజయ్యను పోలీస్ ఇన్ఫార్మర్‌గా భావించి కాల్చివేసిన



ఘటనపై అప్పట్లో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈఘటనపై అజయ్య కుమారుడు జక్కుల సంతోష్ తన తండ్రిని చంపిన వ్యక్తిపై కక్ష్య పెంచుకున్నాడు. ఇటీవలి కాలంలో బల్లెపు నర్సయ్య ఒక యూట్యూబ్ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూ చూసిన సంతోష్ మరింత కక్ష్య పెంచుకొని బల్లెపు నర్సయ్య తో ఒక రిపోర్టర్ గా పరిచయం పెంచుకొని గత మూడు నెలలుగా ఇంటర్వ్యూ చేస్తానని నమ్మించి, ఇంటర్వ్యూ కోసం అగ్రహారం గ్రామానికి రావాలని బల్లెపు నర్సయ్యకు చెప్పగా నరసయ్య నవంబర్ 27 రోజున మధ్యాహ్నానికి ఇద్దరు అగ్రహారం గ్రామానికి చేరుకోగా సంతోష్ ముందే సిద్ధం చేసుకున్న పథకం ప్రకారం, ఆ ప్రాంతంలో ఒంటరిగా ఉన్న సమయంలో రాళ్లతో దాడి చేసి మృతుడిని అక్కడికక్కడే హత్య చేశాడు.ఈ ఘటనపై వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఆధునిక సాంకేతికతతో విచారణ చేపట్టి, శనివారం నిందితుడు జక్కుల సంతోష్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఇంచార్జ్ డిఎస్పీ నాగేంద్రచరి తెలిపారు.ఈ కేసును విజయవంతంగా ఛేదించిన సిఐ వీర ప్రసాద్, ఎస్సై రామ్మోహన్, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ నాగేంద్రచారి అభినందించారు.

## జీవో 46పై కరీంనగర్ బీజేపీ ఆగ్రహం

**- జీవో ప్రతుల దహనం**

**సూర్య, కరీంనగర్**



బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై కరీంనగర్ బీజేపీ శ్రేణులు తీవ్రంగా స్పందించారు. శనివారం సాయంత్రం తెలంగాణ చౌక్‌లో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు అడిచర్ల రాజు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి జీవో 46 ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, అడిచర్ల రాజు తదితరులు మాట్లాడుతూకామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అబద్ధమని, 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు స్థానిక సంస్థల్లో కేవలం 22% మాత్రమే ఇచ్చి బీసీలపై అన్యాయం చేశారని విమర్శించారు. జీవో 46ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఎన్నికల్లో బీసీ ప్రజానీకం ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుజ్జ శ్రీనివాస్, బండ రమణారెడ్డి, నాంపల్లి శ్రీనివాస్, గుంజేటి శివకుమార్‌తో పాటు బీజేపీ వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి రక్బీ పోటీలకు ఎంజెపి విద్యార్థినీలు

**సూర్య, హుజురాబాద్**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో ఈనెల 29 నుండి డిసెంబర్ 1 వరకు జరిగే రాష్ట్రస్థాయి అండర్ - 17 రక్బీ పోటీలలో హుజురాబాద్ ఎంజెపి పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారని ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి శారద, పిఈటి చిరుత కవితలు తెలిపారు. పాఠశాల విద్యార్థినీలు రక్బీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో ఆడి అత్యధిక ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన పి. అంకిత, యు. అక్షిత, వి. శ్రీవిద్య, బి. అక్షితలను పలువురు అభినందించారు.

**- రక్బీలో చెల్పూరు విద్యార్థుల ప్రతిభ...**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో చదివే ఇద్దరు విద్యార్థులు రక్బీ క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్లో పోటీలకు ఈ హర్షవర్ధన్, జి. శ్రీశాంక్ లు ఎంపికయ్యారని పాఠశాల హెచ్‌ఎం ఈ. అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ చిరుత శ్రీనివాస్ లు తెలిపారు.

## మహేష్ గౌడ్ వ్యాఖ్యల వెనుక రేవంత్ రెడ్డి హస్తం

**(మొదటి పేజి తరువాయి)**

యాత్ర చేపట్టినప్పుడు, ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కోసం పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినప్పుడు కూడా కొంతమంది విమర్శలు చేశారని,అటువంటి వారిని పట్టించుకోవాలో వలసిన అవసరం లేదన్నారు. తెలంగాణ వచ్చుడో, కేసిఆర్ చచ్చుడో అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘన చరిత్ర కెసిఆర్ ది అని,తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు ఈ చరిత్రను ఎవరు చేరిపి వేయలేరని వినోద్ కుమార్ వ్యాఖ్యానించారు.బిఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టెస్కాబ్ చైర్మన్ కోండూరు రవీందర్ రావు, సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్ జిందం కళా చక్రపాణి, వేములవాడ మున్సిపల్ మాజీ చైర్మన్ రామతీర్థపు మాదవి, జెడ్పి మాజీ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి వీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ గూడూరి ప్రవీణ్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పునరుద్ధరణ పనులను త్వరగా పూర్తి చేయండి

**(మొదటి పేజి తరువాయి)**

క్రిటికల్ కేర్ భవనంలో అవసరమైన పరికరాలను త్వరగా తెప్పించుకొని సేవలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, బ్లడ్ బ్యాంక్, సదరం బ్లాక్ ను పరిశీలించారు. ఆసుపత్రి పాత భవనం వెనక సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు. అనంతరం రామగుండం మండలం మల్యాలపల్లి లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో అవగాహన పెంపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, ఆర్.ఎం.ఓ డాక్టర్ కృపా బాయ్, డాక్టర్ రాజుతోపాటు టిఎస్ఎంఐడిసి అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం


**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన శనిగరం మల్లయ్య (70) శుక్రవారం రాత్రి హఠాన్మరణం చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి తన అనుచరులతో శనివారం ఉదయం మల్లయ్య ఇంటికి చేరుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లెర్ల కిరణ్ గుప్తా, దూలం సమ్మయ్య గౌడ్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య, మోరె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో స్టేడియం నిర్మించాలి

**- కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాబు**

**సూర్య, హుజురాబాద్**



క్రీడాకారులకు నిలయమైన హుజురాబాద్ లోనే స్టేడియం నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సొల్లు బాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా హుజురాబాద్ ప్రాంతం అనేక క్రీడలకు పుట్టినిల్లుగా ఉందని, ఇక్కడ రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించిన ఘనత ఈ ప్రాంత క్రీడాకారులకు, ప్రజలకు ఉందన్నారు. హుజురాబాద్ లో స్టేడియం నిర్మిస్తే క్రీడలకు మరింత ప్రోత్సాహం లభించినట్లు అవుతుందన్నారు. జూనియర్ కళాశాల మైదానంలో కానీ, జమ్మికుంట రోడ్ లోని చంద్రవానికుంటలో కానీ నిర్మిస్తే బాగుంటుందన్నారు. ఇది హుజురాబాద్ నుండి జమ్మికుంట కు వెళ్లే మార్గ మధ్యలో ఉంటుందన్నారు. 100 ఎకరాల భూమి ఉందని, ఇక్కడ విశాలమైన స్టేడియం నిర్మించవచ్చని ఆయన అన్నారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు ఈ విషయంపై ఆలోచన చేయాలని అన్నారు. హుజురాబాద్ నుండి స్టేడియం జమ్మికుంటకు తరలించడం సరికాదని ఆయన అన్నారు. ఈ విషయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు కూడా ఆ దిశగా అడుగులు వేసి పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో స్టేడియం హుజురాబాద్ లోనే నిర్మించుకోవాలన్నారు.

# ఘనంగా దీక్ష దివాస్...

**- తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నేతలు - హోరెత్తిన జై తెలంగాణ, జోహార్ తెలంగాణ నినాదాలు**

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణంలో శనివారం దీక్ష దివాస్ ను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు.అనంతరం అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్రం రావడానికి తమ ప్రాణ త్యాగాలను అర్పించిన అమరులకు నివాళులర్పించారు. జై తెలంగాణ, జోహర్ అంటూ తెలంగాణ అమరవీరులకు నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణమైన కెసిఆర్ పోరాటాలను గుర్తు చేశారు.తెలంగాణ జైత్రయాత్ర జరగాలని దీక్షకు దిగడం వల్ల ప్రజలంతా రోడ్లపైకి వచ్చి స్వరాష్ట్రం కోసం సబ్బండ వర్గాల ప్రజలు నినదించిన తర్వాత డిసెంబర్ 9 నాటి కేంద్ర మంత్రి చిదంబరం గారు ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారని తెలిపారు. తదుపరి సీమాంధ్ర నాయకుల లాబీయింగ్ తో మళ్లి డిసెంబర్ 23న కేంద్రం ప్రత్యేక తెలంగాణ ప్రకటనను వెనక్కి తీసుకోవడం వల్ల రాష్ట్ర విభజనను కేంద్రం ఆలస్యం చేయడం వల్ల 1200ల మంది విద్యార్థులు బలిదానం చేసుకున్నారని పేర్కొన్నారు. దానికి కాంగ్రెస్ పార్టీ కారణమాని తెలిపారు. నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాడు సోనియా గాంధీని బలిదేవతగా అభివర్ణించారని, ఉద్యమంతో సంబంధం లేని వ్యక్తులు నేడు పాలకులుగా



ఉండడం దురదృష్టకరమన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్,నీలం శేఖర్,ముద్రకోళ వెంకన్న,నీరటి మల్లేశం వార్డు నాయకులు, మైనార్టీ నాయకులు యూత్ వింగ్ నాయకులు తదితరు పాల్గొన్నారు.



# స్కైస్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్ సందడి...

**- ఆకట్టుకున్న విద్యార్థుల వంటకాల ప్రదర్శనలు**

**సూర్య, వేములవాడ**

వేములవాడ సాయినగర్‌లోని స్కై స్కూల్‌లో శనివారం ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. తల్లి దండ్రులు పిల్లలకు రోజువారీగా అందించే వివిధ రకాల ఆరోగ్యకర వంటకాలను ఈ వేడుకలో ప్రదర్శించగా, పిల్లలు సైతం వంటకాలను చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మహేష్ మాట్లాడుతూ సాంప్రదాయ వంటకాల ప్రాధాన్యం, బయట లభించే జంక్‌ఫుడ్ వల్ల కలిగే నష్టాలను తెలియజేయాలనే ఉద్దేశంతో గుడ్ ఫెస్టివల్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. హోమ్‌మేడ్ ఫుడ్ ఆరోగ్యానికి ఎంత మేలు



చేస్తుందో ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించడం జరిగిందని తెలిపారు. పిల్లలకు ఆకు కూరలు, స్వీట్లు, పెరుగు, పీచుపదార్థాలు, బెల్లంతో తయారు చేసిన వంటకాలు అందించడం ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందుతుందని వివరించారు. సహజంగా లభించే పండ్ల ప్రయోజనాలను తెలిపారు.వంటకాలను ఎలా తయారు చేశారో, వాటిని తినడం వల్ల కలిగే లాభాలు ఏమిటో విద్యార్థులే స్వయంగా వివరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ జమున, ఉపాధ్యాయులు స్రవంతి, శైలజ, అర్చన, స్రవంతి, శ్రీ హేమకళ, దివ్య, మమత, చంద్రకళ, అంజలి, సూపర్వైజర్ రాము పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో రుద్రంగి విద్యార్థి ఎంపిక

**సూర్య రుద్రంగి**




రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థి ముక్కెర అక్షయ (9వ తరగతి) రాజన్న సిరిసిల్ల జిల్లాలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో ఉత్తమ ప్రతిభ కనభరచి రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషను ఎంపిక అయినట్లు రుద్రంగి కేజీబీవీ ప్రత్యేక అధికారి మంకు వనిత తెలిపారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రత్యేక అధికారి మంకు వనిత మాట్లాడుతూ 2025-26 సంవత్సరంకు గాను జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ లో ప్లాస్టిక్ పదార్థాలను ఏ విధంగా తొలగించాలి అనే అంశంపై సెమినార్ ఇవ్వగా ఉత్తమ ప్రతిభ కనభరచి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యిందన్నారు. జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఉత్తమ ప్రతిభ కనభరచిన ముక్కెర అక్షయను ఉపాధ్యాయులు అభినందించారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం

**- మండలంలో 10 గ్రామపంచాయితీ సర్పంచ్లకి 39 నామినేషన్లు**

**- 86 వార్డు సభ్యులకు 180 నామినేషన్లు**

**- గ్రామపంచాయితీల్లో సర్పంచ్ సహా పాలకవర్గం అంతా ఏకగ్రీవం**

**సూర్య రుద్రంగి**

మండలంలోని గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల పర్వం శనివారం ముగిసింది. నామినేషన్



కొరకు మండలంలో మొత్తం నాలుగు క్లస్టర్లు రుద్రంగి, మానాల, బడి తండా, దేగావతండాలో ఏర్పాటు చేశారు. సాయంత్రం 5గంటలు దాటిన నామినేషన్ వేసేందుకు అభ్యర్థులు క్లస్టర్ల ముందు బారులు తీరారు. మండలంలో సర్పంచ్ లకు గాను రుద్రంగిలో 15, మానాలలో 7, సర్పంచ్ తండా లో 3, గైదిగుట్టతండాలో 2, అడ్డాబోరండాలో 2, దేగావతండాలో 4, వీరునితండాలో 1, బడితండాలో 9, రూప్లానాయక్ తండా 1, చింత మణి తండాలో 1, మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మండలంలో 86 వార్డులకు గాను 180 మంది వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీఓ తెలిపారు.

## నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**సూర్య ,ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా లింగంపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి సంతోష్, కోశాధికారిగా దొంతుల దినేష్‌లని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.క్లబ్ లోని సభ్యులందరికీ ప్రభుత్వం నుండి అందే ఫలాలు అందేలా కృషి చేస్తానని తెలియజేశారు. సభ్యులందరూ కలిసి ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అబ్రామెని దేవేందర్, శ్రీశైలం,ఏర్పుల రాజు, తుపాకుల సంతోష్, దబ్బెడ రమేష్, జంగా బాలకిషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రమాదంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మృతి

**- రవీందర్ రెడ్డి అంత్యక్రియల్లో పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే రసమయి**

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని తెనుగువానిపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఏస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వస్తుండగా చిన్నకోదూర్ మండలం గంగాపూర్ గ్రామ శివారులో రోడ్డుపై ఆరబోసిన వడ్ల



కుప్పను డీ కోన్న ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం తెనుగువానిపల్లె రవీందర్ రెడ్డి అంత్యక్రియలకు హాజరైన మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, మండల పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహా రెడ్డిలు పాడే మోశారు.ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఇల్లంతకుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నరసింహారెడ్డి, మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడే టిఆర్ టిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

**సూర్య సిరిసిల్ల టౌన్**




తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశం, ఎన్నికలను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ గౌడ సంఘ భవనంలో నిర్వహిస్తున్నామని ఇట్టి సమావేశం నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘ గౌరవ అధ్యక్షులు మానేటి ప్రతాపరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేడు అంజిరెడ్డి,33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు,రాష్ట్ర కౌన్సిలర్స్ హాజరవుతున్నారని ఇట్టి సమావేశంలో విద్యా రంగ,ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి తీర్మానాలు చేయనున్నామ ని తెలిపారు.జిల్లాలోని రాష్ట్ర కౌన్సిలర్లు తప్పక సమావేశానికి హాజరుకావాలని,అనంతరం రాష్ట్ర సంఘ ఎన్నికలు నిర్వహించబడతాయని వారు తెలిపారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఇన్స్పైర్‌లో ప్రతిభ చాటిన విద్యార్థిని

**- రాష్ట్ర స్థాయి ఇన్స్పైర్‌కు ఎంపికైన నర్మాల "గురుకులం" విద్యార్థిని అనన్య**

**సూర్య గంభీరావుపేట**



సిరిసిల్ల జిల్లాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వైద్య వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్‌లో గంభీరావుపేట మండలం నర్మాల సాంఘిక సంక్షేమ "గురుకులం" పాఠశాల విద్యార్థిని ఉమెన్ సేఫ్టీ ట్రాకిం గ్ సిస్టం అనే ప్రాజెక్టును తయారుచేసి ప్రదర్శించి ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయింది. దీంతో గైడ్ టీచర్ నాగ రాణి సహకారంతో ఈ ప్రదర్శన రూపొందించిన విద్యార్థిని ఏం అనన్యను జిల్లా సైన్స్ అధికారి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎం సృజన ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

## - అదనపు కలెక్టర్ బి.ఎస్. లత



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తెలిపారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, వెల్గటూర్ మండలంలో శ్రీనిధి, కృష్ణ రైస్ మిల్లులను, గొల్లపల్లి మండలంలోని సూర్య రైస్ మిల్లును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నాణ్యత ప్రమాణాల ప్రకారం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు. రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, క్లస్టర్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు, సెంటర్ ఇంచార్జులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్వోలకు, ఏఆర్వోలకు ఫేజ్ -3 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని, దీని పైన చాలా కేసులు దాఖలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలి పారు. అధికా రిక ప్రకారం మాత్ర మే రిజర్వే షన్ అంశా లను పరిశీలించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయిం పు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థికి 8, వార్డు సభ్యులకు 6 కంటే ఎక్కువ నామినేషన్ దాఖలు ఐతే తమకు తెలియజేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేయాలని, లేనిచో అట్టి నామినేషన్‌ను తిరస్కరించాలని సూచించారు. ప్రతి చిన్న అంశాన్ని,అనుమానాలను శిక్షణలో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసుధన్, జిల్లా వ్యయ పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ జి. రమేష్,డి ఈ వో రాము, మదన్ మోహన్, రేవంత్, డి వై ఎస్ వో రవి, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లలోని వ్యర్థాలను వర్మీ కంపోస్ట్ తయారీకి ఉపయోగించాలి

## - అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్

**సూర్య ధర్మపురి**



ఇళ్లలోని వ్యర్థాలను వర్మీ కంపోస్ట్ తయారీకి ఉపయోగించాలని జగి త్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజాగౌడ్ తెలిపారు. శనివారం ధర్మపురి పట్టణంలోని డంపింగ్ యార్డును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ ప్రక్రియతో ధర్మపురిలో ఉత్పత్తి అయిన చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించాలన్నారు. ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛ ఆటోల కార్మికులు తడి పొడిచెత్తతో పాటు ఇతర వ్యర్థాలను వేరు చేసి తరలించాలని ఆదేశించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం రెండు రోజులు పొడిచెత్తను ఇళ్ల నుంచి సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలన్నారు. ప్రతి రోజు వార్డు ఆఫీసర్లు, జవాన్లు తప్పకుండా వార్డులను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమైక్య సంఘాల లీడర్లు, ఆర్పీలు ఈ అంశాన్ని ప్రత్యేక ఏజెండాగా చేర్చుకొని మహిళలకు అవగాహన కల్పించాలనీ సూచించారు. ఇంటి నుండి వేరు చేసిన తడిచెత్తను వర్మీకంపోస్టు తయారీకి వినియోగించుకోవాలని తెలిపారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ గంగాధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్‌కు సన్మానం

**సూర్య కొడిమ్యాల**

ఇటీవల తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సహ పాఠ్య కార్యక్రమాల విభాగలో ప్రకటించిన అత్యుత్తమ కళాశాలల్లో కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల గుర్తింపు పొందినది. ఈ సందర్భం పురస్కరించుకొని కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్ డా.పి.తిరుపతిని, కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు ఆధ్వర్యంలో శనివారం రోజున సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు సహ పాఠ్య కార్యక్రమాల నిర్వహణలో కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్ డా.పి.తిరుపతి ఉత్తమ సేవలు అందించడం వలన రాష్ట్ర స్థాయిలో కొడిమ్యాల ప్రభుత్వం జూనియర్ కళాశాలకు గుర్తింపు రావడం చాలా సంతోషమన్నారు. కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్ డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ పాఠ్య, సహ పాఠ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్బంగా సన్మాన గ్రహీత ప్రిన్సిపాల్‌కు,అధ్యాపక బృందంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జయపాల్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, జయశీల, అనిల్ కుమార్, భాస్కర్, శ్యామ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణ పనులు నాణ్యతతో నిర్వహించండి

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ 25వ వార్డులో 35 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ స్తానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. జగిత్యాల పట్టణంలో అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి అని,అధికారులు నిరంతర పరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు. జగిత్యాల పట్టణంలో ప్రజలకు సమస్య లేకుండా దాదాపు అన్ని సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు.అత్యధిక నిధులు తీసుకువచ్చి,మునుపెన్నడు లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆరుముల్ల పవన్, AEలు అనిల్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్‌టియుటిఎస్ సంఘం చేయూత

**సూర్య ఇబ్రహింపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పరిషత్ పాఠశాల కేశాపూర్‌లో పనిచేయుచున్న ఆవుల రవి అనే సెకండరీ గ్రేడ్ టీచర్ ఈ నెల 12 రోజున రోడ్డు ప్రమాదంలో మరణించగా, పిఆర్‌టియుటిఎస్ సంఘ సంక్షేమ నిధి నుండి, వారి కుటుంబానికి శనివారమ్ ఒక లక్ష రూపాయల చెక్కును పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు ఆనందరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు, మండల అసోసియేట్ అధ్యక్షులు శివ కళ్యాణ్ పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమిస్తాం

## - ఏఐఎస్‌ఎఫ్ జగిత్యాల సమితి

**సూర్య జగిత్యాల అర్బన్**





నిబంధనలకు విరుద్ధంగా పలు ప్రైవేట్ పాఠశాలలు నడుస్తున్నాయని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్‌ఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మాట్లాడుతూ మెట్పల్లిలో శ్రీ సాయి చైతన్య, కొడిమ్యాలలో విస్డం విద్యా భారతి పాఠశాలలు కనీస మౌలిక సదుపాయాలు ఫైర్ సేఫ్టీ ప్లేగ్రౌండ్ ఫీజుల బోర్డు విద్య బోధకుల సంబంధిత బోర్డులు పేరెంట్స్ కమిటీలు లేకుండా ఇష్టానుసారంగా చాప కింద నీరులా ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలు నడుస్తున్నాయని ఆరోపించారు.తక్షణమే చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు పాఠశాల ముందు ఉద్యమం ఉదృతం చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. జగిత్యాల పట్టణ రూరల్ సమితి నాయకులు సాఖిబ్,రేవంత్,గణేష్,మనోహర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న క్షేత్రంలో న్యాయవాదుల గిరి ప్రదర్శన

**సూర్య జగిత్యాల**



శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు వద్ద జగిత్యాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు గిరిప్రదక్షిణ నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభించి 7 కిలోమీటర్లు కొండ చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం కొండపైకి వెళ్లి శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని అనంతరం సామూహిక భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి అందే మారుతి, దాదాపు 100 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి ఊపిరి కేసీఆర్

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

తెలంగాణ ఉద్యమానికి ఊపిరి కేసీఆర్ అని రాష్ట్రం ఉన్నంత కాలం కేసీఆర్ చరిత్ర ఉంటుం దని, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా దీక్ష దివస్ కార్య క్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్, మూల విజయ రెడ్డి, దాసరి, గంట రాములు, కౌశిక్ హరి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ముందు జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, జిల్లా పార్టీ కార్యాలయంలో కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ



సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ నవంబర్ 29 ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు అని అన్నారు. కేసీఆర్ రోడ్డు మీదే దీక్షకు కూర్చున్నా బలవంతంగా ఖమ్మం జైలుకు తరలించారని అన్నారు.జైలులోనే కేసీఆర్ దీక్షను ప్రారంభించి ఉద్యమం నడపాలని దిశా నిర్దేశం చేసిన దార్శనికుడు కేసీఆర్ అని అన్నారు. చరిత్ర ఎవరు చెరిపితే చెరిగేది కాదని ఈశ్వర్ అన్నారు. పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ నేడు అజ్ఞానిగా మాట్లాడుతున్నాడని, ఉద్యమ సమయంలో ఆయన ఎక్కడ ఉన్నాడో తెలియలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక తెలంగాణ తనమే అస్తిత్వంగా ప్రతి రంగంలో తెలంగాణ ముద్ర ఉండేటట్టుగా కేసీఆర్ పరిపాలన సాగిందన్నారు. కేసీఆర్ సర్కార్ తర్వాత ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి రూపాన్నే మార్చారని, బతుకమ్మ చీరలకు రాంరాం పెట్టి ఇందిరమ్మనే తెలంగాణ తల్లిగా ముందుకు తెస్తున్నారని విమర్శించారు.ఈ కార్య క్రమంలో నాయకులు వంగల తిరుపతిరెడ్డి, మోహన్ రావు, నూనేటి సంపత్, సందీప్ రావు, మార్కు లక్ష్మణ్, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, కొయ్యడ సతీష్ గౌడ్, బోయిని రాజమల్లయ్య,సూర శ్యామ్, మైలారం నారాయణ, సలేంద్ర రాములు, తీగల సదయ్య, ముత్యాల రాజయ్య, మేడగోని శ్రీకాంత్, మోబిన్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, కార్తీక్, బిక్షపతి, స్వామి, సరేష్, ప్రశాంత్, శ్రీనివాస్, ఖాదర్ ఖాన్, వెన్నం రవీందర్, వడ్డపల్లి తిరుపతి, వాసు, లవన్, మధు, ప్రసాద్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు

## - టిఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని టిఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షుడు, ఉద్యోగ సంఘాల జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్, టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షుడు, ఉద్యోగ సంఘాల జెఎసి జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్ అన్నారు. టిఎన్‌జిఓ జిల్లా కార్యదర్శి పిస్క సత్యనారాయణ ఉద్యోగ విరమణ, షష్టిపూర్తి మహోత్సవం టిఎన్‌జిఓ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై ఉద్యోగ విరమణ పొందిన, షష్టి పూర్తి చేసుకుంటున్న టిఎన్‌జిఓ జిల్లా కార్యదర్శి పిస్క సత్యనారాయణ పద్మజ దంపతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక పదవీ విరమణ కార్యక్రమం ఇంత ఘనంగా జరగడం ఈ మధ్య చూడలేదని, పదవి విరమణతో పాటు షష్టి పూర్తి జరపడం కొత్త సంప్రదాయమని కొనియాడారు. అలాగే ఉద్యోగుల సమస్యలు తీరాలంటే ఉద్యోగులందరూ కలిసి రావాలని, సంఘాలకు నాయకులకు అండగా నిలవాలని, ఉద్యోగ సమస్యలు తీర్చడానికి తాను అహర్నిశలు కృషి చేస్తానని, పెద్దపల్లి జిల్లాను శంకర్ నాయకత్వంలో అద్భుతంగా నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డి, పిఎఓ ప్రభాకర్, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస చారి, ఈఈ ప్రసాద్, ఈఈ శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ మధుమతి, గెజిటెడ్ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, పెద్దపల్లి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గోపు అనిత రెడ్డి, ట్రెజరర్ ఆడెపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, పెద్దపల్లి జిల్లా టిఎన్‌జి ఓ అర్బన్ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, రామగుండం అధ్యక్షులు జగన్, గతంలో కార్య దర్శిగా పనిచేసిన సందీప్ రావు, రాజనరేందర్, హాస్టల్ వెల్ఫేర్ తరపున రమేష్, పిస్క సత్యనా రాయణ బంధువర్గం, జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అండదండతోనే చెలరేగిపోతున్న ఇసుక మాఫియా

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు సురేష్ రెడ్డి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కాంగ్రెస్ నాయకుల అండదండతోనే ఇసుక మాఫియా అక్రమ ఇసుక రవాణాకు అడ్డుగా ఉందని చెక్ డ్యామ్ ను పేల్చివేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో మానేరువాగులో జరుగుతున్న అక్రమ ఇసుకదందాకు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయస్థానంలో పోరాటం చేశామని, తమవాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం సంబంధిత అధికారులకు రూ.50 కోట్ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని



తెలిపారు. ప్రస్తుతం కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉందన్నవారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇసుకదోపిడి మరింత పెరిగిందని విమర్శించారు. ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడు దొంగలని, మానేరు పేరుచెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు.గుంపుల వద్ద చెక్ డ్యాం పేల్చివేసిన వారినెవ్వరినీ వదిలిపెట్టబోమని, న్యాయస్థానంలో దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు.చెక్ డ్యామును పేల్చినట్టు ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చెక్ డ్యాము పేల్చివేయడం వల్ల వాగులో చుక్కనీరు లేకుండా పోయిందని, పంటలకు కావాల్సిన నీరులేక రైతులు కన్నీరుమున్నీరవుతున్నారన్న వారు రైతులకు నీరెక్కడినుండి తెస్తారని నిలదీశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్ డ్యామును పేల్చిన వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు.

# శాస్త్రినగర్ అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానం

## - ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య-సుల్తానాబాద్**



పట్టణంలోని శాస్త్రి నగర్ అయ్యప్ప ఆలయంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప ఆలయ ట్రస్ట్ చైర్మన్ సాయిరి పద్మ-మహేందర్ గార్లతో కలిసి శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు.శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. పదహారేళ్లుగా అయ్యప్ప దీక్షవరులకు అన్నదానం నిర్వహించిన శిబిరంలో నూతన అయ్యప్ప ఆలయ దేవాలయాన్ని నిర్మించిన సాయిరి పద్మ-మహేందర్ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ అన్నదాన క్షేత్రం స్వామి వారి సన్నిదాన క్షేత్రంగా అవతరించడం మహాద్భుతం అని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రమేష్ శర్మ, గురు స్వామి మిట్టపల్లి మురళీధర్, కాంగ్రెస్ నాయకులు ముస్త్యాల రవీందర్, జైపాల్ రెడ్డి, నగునూరి అశోక్, కందుకూరి ప్రకాష్, కుమార్ కిషోర్, ఉస్లేం గణేష్, లచ్చన్న, వేగోళం శంకర్,అమిరిశెట్టి తిరుపతి, మేర్గ వెంకటేష్, సాంబయ్య, ఈర్ల శేఖర్, తిరుపతిరావు, ఎల్లె రాజు, శెట్టి శీను తదితరులు పాల్గొన్నారు.

# 108 పైలెట్ కుటుంబానికి ప్రమాద బీమా అందజేత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాలో 108 అంబులెన్స్ సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న పైలెట్ సతీష్ ఇటీవల అకాల మరణం చెందటంతో మృతుడి కుటుంబానికి ఈఎమ్ ఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసె సంస్థ కార్యాలయంలో శనివారం సంస్థ తెలంగాణ ఇంచార్జ్ సుధాకర్, హెచ్ ఆర్ డిపార్ట్మెంట్‌కు చెందిన అధికారులు కిషోర్, రవీంద్ర ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడే అత్యవసర సేవల్లో పనిచేసే సిబ్బందికి రక్షణ కల్పించేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్య నిర్వహణ అధికారి మేనేజర్ జనార్దన్,పెద్దపల్లి జిల్లా జంపాల కుమారస్వామి పాల్గొన్నారు.

# అసభ్యకరమైన పోస్టులు పెట్టిన, ఇతరులకు ఇబ్బంది కలిగించిన కఠిన చర్యలు

## - కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులకు సంబంధించిన ఎలక్షన్లు జరుగుతున్న సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండని ఇట్టి పరిస్థితుల్లో ఎవరైనా ఎదుటి వ్యక్తుల మనోభావాలు దెబ్బతీసేట్టు తిట్టినా, వారి గురించి అసభ్యకరమైన పోస్టులు సోషల్ మీడియాలో ద్వారా పెట్టిన ఇతర వర్గాల మధ్యల చిచ్చులేరే విధంగా ఎలాంటి అభ్యంతరమైన మాటలు మాట్లాడిన వారి పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలు సృష్టించిన వారి పైన ఎలక్షన్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ విధంగా నమోదైన ఎలక్షన్ కేసులు ఈ ఎలక్షన్స్ అయిపోయినా కూడా పోలీస్ స్టేషన్ రికార్డులో ఉంటాయని, కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడదని ఎన్నికల సమయంలో పోలీసు వారు చెప్పిన నియమాలు పాటించాలన్నారు. ప్రచార కార్యక్రమాలు చేసేటప్పుడు సంబంధిత అధికారుల నుండి పర్మిషన్ తీసుకున్న తర్వాతనే ప్రచారం చేయాలని, ప్రచారంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు.అదేవిధంగా గ్రామపంచాయతీ ఎలక్షన్స్ అనేది పార్టీలకు అతీతంగా జరుగుతాయని కాబట్టి వ్యక్తిగత విమర్శలు చేసుకోకూడదని సూచించారు. అభ్యర్థులు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై వెంకటేష్ కోరారు.

# కేంద్రం నిధులకోసమే గ్రామపంచాయతీ ఎన్నికలు

## - మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
## - గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం
## - మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలోని 17 గ్రామ పంచాయతీలలో సర్పంచులను అధిక మెజార్టీతో గెలిపించాలని. శనివారము చిగురు మామిడి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులకోసమే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తున్నదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ జిల్లా మాజీఅధ్యక్షులు బాస సత్యనారాయణ,కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డిలు తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న ఆశావహుల తో బిజెపి మండల అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అసలు పంచాయతీ ఎన్నికలు ఎందుకోసం జరుగుతున్నాయి,ఏం ఆశించి అభ్యర్థులను గెలిపించాలనే విషయాన్ని ప్రజలు గమనించాలని చెప్పారు.ఊరు అభివృద్ధి కావాలంటే కావాల్సిన నిధులు ఇచ్చే సత్తా ఉన్న పార్టీ ఏది..? ఆ నిధులను తెచ్చే సత్తా ఉన్న నాయకుడెవరనే విషయం ప్రజలు గమనించాలని అన్నారు.ప్రజల తరపున నిరంతరం పోరాడుతున్న పార్టీ ఏది? ఊరు సమస్యలపై నిరంతరం కొట్లాడుతున్న నాయకుడెవరని ఒక్కసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు.కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయని, గ్రామ



ల అభివృద్ధి కోసం నిధులిస్తున్నది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని అన్నారు.గ్రామాల్లో జరుగుతున్న ప్రతి పనికి పైసలు ఇచ్చింది కేంద్రమేనని,ఇంట్లో పొయ్యి వెలిగించే ఉజ్వల గ్యాస్ కనెక్షన్,తినే రేషన్ బియ్యం నుండి బయటకు వెళితే రోడ్లు,వీధి లైట్లు సహా ఆ పనులన్నింటికీ నిదులిస్తున్నది కేంద్రమేనని అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద 100రోజులు పని కల్పించి పైసలిస్తోంది కూడా మోదీ ప్రభుత్వమేనని అన్నారు. అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, కందకాల తవ్వకాలు,ఊరికి అవసరమైన అన్ని రకాల పనులకు కేంద్రం నుంచి వచ్చే ఉపాధి హామీ (నరేగా) నిధులే సహాయ పడుతున్నాయని పేర్కొన్నారు.ఎక్కడా లేని విధంగా బండి సంజయ్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో కమ్యూనిటీ భవనాలు, సీసీ రోడ్లు, హైమాస్ట్ లైట్లు, బోర్లు, డ్రైనేజీల నిర్మాణానికి వినియోగిస్తున్నారని తెలిపారు. ఊరు బాగు కోసం వ్యాపారులు, పారిశ్రామికవేత్తలను కలిసి సీఎస్సార్ నిధులను తీసుకొచ్చి మన పిల్లలు చదువుకునే ప్రభుత్వ స్కూళ్లలో, మనం వెళ్లే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తున్నారని తెలిపారు.టెన్త్ క్లాస్ విద్యార్థులకు 20వేల బ్రాండెడ్ సైకిళ్లను అందించారని తెలిపారు.పదవ తరగతి చదివే విద్యార్థులకు,పరీక్ష ఫీజులను చెల్లించారని తెలిపారు. మోదీ గిఫ్ట్ పేరిట కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక టెక్నాలజీతో వైద్య పరికరాలు అందించారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా రూపాయి ఖర్చు చేసిందా అని ప్రశ్నించారు.ఊరిని బాగు చేయడానికి ఎమ్మెల్యేలకు సొంత నిధులు ఉన్నాయా అని ప్రశ్నించారు.గత ప్రభుత్వంలో పైసలు రాక సర్పంచులు పడ్డ బాధలు, ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు మనం చూస్తున్నామని అన్నారు. అందుకే బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య గౌడ్, మాజీఉప సర్పంచ్ బుర్ర మహేందర్ పటేల్,పన్యాల శ్రీధర్ రెడ్డి,కంది శంకర్ పటేల్,గంటే చిరంజీవి,నక్క రాజేందర్, శ్యామకురా మోహన్ రెడ్డి,శమకూర మోహన్ రెడ్డి, దొంత కర్నకర్,కళవాల సంపత్ రెడ్డి, సిద్దెంకి అనిల్,పైసా అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు**

**సూర్య, వీణవంక**



గ్రామాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, అందుకే బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు పిలుపునిచ్చారు. శనివారం వీణవంక మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, గ్రామ పంచాయతీలలో ఒక చీపురు కట్ట కొనాలన్న కేంద్ర నిధులను తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల్లో గ్రామాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన పార్లమెంటు అభివృద్ధి కొరకై వేల కోట్ల నిధులు కేటాయిస్తున్నారని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే పది లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం సొంతంగా ఫండింగ్ పెడతానని ప్రజలకు తెలియజేయుతున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి చెన్న మాధవుని నరసింహా రాజు, గొడుగు వినోద్, మాడుగురి సమ్మిరెడ్డి, లింగారెడ్డి, ముత్యాల రవీందర్, కొండల్ రెడ్డి, ఎల్లా గౌడ్, వీరాస్వామి, స్వామి, దాసరవు అశోక్, మోటం శ్రీనివాస్, కంకల సంతోష్, మడికొండ వెంకటేష్, చేతి వెంకటేశ్వర్లు, పత్తి శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, తోడేటి శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓగులాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి ఆర్ ఏస్ పార్టీలో చేరిక

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని ఓగులాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వికృతి లక్ష్మారెడ్డి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అనంతరం పార్టీ శ్రేణులతో సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బిఆర్ ఎస్ నాయకులు, ఆరె కొంరెయ్య,గుండేటి ప్రశాంత్,అల్వాల రాజేశం పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో దొంగల హల్‌చల్

**- కనపర్తి, నర్సింగాపూర్‌లో 10 వ్యవసాయ మోటార్లకు చోరీ**

**- రైతులు ఆవేదన**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కనపర్తి, నర్సింగాపూర్ గ్రామాల్లో గుర్తు తెలియని దుండగులు వరుస దొంగతనాలకు పాల్పడి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన మోటార్ వైర్లు, స్టార్టర్లు లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారు. నర్సింగాపూర్, కనపర్తి గ్రామాల్లో మొత్తం దాదాపు 10 వ్యవసాయ బావుల వద్ద దొంగతనాలు జరిగినట్లు రైతులు తెలిపారు. నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు దొంగల కొండాల్ అనే పొలంలో ఏకంగా మూడు బావుల వద్ద మోటార్ వైర్లు కట్ చేసి తీసుకెళ్లడంతో ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం బావి దగ్గరికి వెళ్లి మోటార్ వేసేందుకు ప్రయత్నించగా, వైరు కట్ చేసి తీసుకెళ్లినట్లు గమనించాడు. గతంలో కూడా ఇక్కడ దొంగతనాలు జరిగాయని రైతు కొండాల్ వాపోయారు. ఈ వరుస దొంగతనాలతో తీవ్రంగా నష్టపోతున్నామని, తక్షణమే అధికారులు ఈ విషయంలో పర్యవేక్షణ చేపట్టి, దొంగలను పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు, రైతులు కోరుతున్నారు.

## జిల్లా ఎస్పీ సంకీర్త్‌ను సన్మానించిన జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**

భూపాలపల్లి జిల్లా ఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సిరిశెట్టి సంకీర్త్ (ఐపిఎస్)ని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మొక్క ను అందచేశారు. ఈ సందర్భంగా వారు ఏరియా యొక్క స్థితిగతులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ ఆఫీసర్ కార్తిక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీ మోహన్, కెవిల్ పి వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కృష్ణ, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## ధర్మపురి దేవాలయాలలో మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు

**సూర్య, ధర్మపురి**



సంక్షేమ శాఖ మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శని వారం పట్టణ కేంద్రంలోని పలు ఆలయా లను దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గోదావరి నది తీరమణ గల శ్రీ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ 19 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో నిర్వహించిన మహా పడిపూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.వీరి వెంట పార్టీ నాయకులు,కార్యకర్తలు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి

**- కమిషనర్ సమ్మయ్య**

**సూర్య, హుజురాబాద్**



మహిళలు జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ వారిపై హింస తగ్గడం లేదని, అందుకే మహిళా చట్టాలపై అవగాహన అందరికి అవసరమని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య అన్నారు. శనివారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళలపై జరుగుతున్న హింస, బాల్య వివాహాలపై మున్సిపల్ శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక దురాచారమైన బాల్య వివాహాలను అడ్డుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి, జిల్లా మిషన్ శక్తి కో ఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ... మహిళల పై జరుగుతున్న హింస నానాటికి పెరుగుతోందని, దీనిని తగ్గించాలంటే ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతతో వాటిని అరికట్టడానికి ప్రయత్నించాలని అన్నారు. మహిళా చట్టాలు, హింస గురించి, 181 ఉచిత నెంబర్ గురించి శిక్షణ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్, ఐసిడిస్ సూపర్ వైజర్ రమ్య, నష ముక్త అభియాన్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వింటర్ డే వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్‌లో వింటర్ డే వేడుకలు శని వారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రద ర్శనలు, చలికాలం వాతావరణంకు అనుగుణంగా ఆహ్లాదకరమైన ఆటలు ఆడారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేణు మాధవ్ మాట్లాడుతూ విద్యార్థులు చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. జలుబు, గొంతు పట్టేయడం వంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు. దీని కోసం పోషకాహారం తీసుకోవడం, శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం, ప్రతి రోజు వ్యాయామం చేయడం చాలా అవసరం అన్నా రు. శరీరానికి వేడినిచ్చే ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిదన్నారు. శరీరాన్ని చురుకుగా ఉంచడానికి వ్యాయామం తప్పనిసరి అన్నారు. చలికి తట్టుకునేలా దుస్తులు ధరించాలన్నారు. శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం వల్ల అనారోగ్య సమస్యలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

## - చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం

సూర్య, గంగాధర

స్థానిక సంస్థల ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు పట్టం కట బోతున్నారని చొప్పదండి శాసన సభ్యుడు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ కడారి కనకయ్య, సర్పంచ్ అభ్యర్థి కడారి రేణుక, 200 మందితో ఎమ్మెల్యే సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, మండలం లోని మధురానగర్ ప్రజా కార్యాల యంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్లలో గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం కుంటూ పడిందని గుర్తు చేశారు. ప్రస్తుతం



రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో సైతం గతంలో జరగని అభివృద్ధి జరుగుతోం దని తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీలకు చెందిన నాయ కులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్ట దానికి సిద్ధంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్, వార్డు స్థానాల్లో గెలుపొం దడం ఖాయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలి చాల తిర్మల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, మేర్గ కొండయ్య, అర్షుటి లింగయ్య, ఒగ్గరి శ్రీనివాస్, జవ్వాజి మహేందర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### - కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు

సూర్య, వీణవంక

గ్రామాల అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని, అందుకే బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు పిలుపునిచ్చారు. శనివారం వీణవంక మండల కేంద్రంలో పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలనలో గ్రామాలు అభివృద్ధి చెందుతు న్నాయని, గ్రామ పంచాయతీలలో ఒక చీపురు కట్ట కొనాలన్న కేంద్ర నిధులను తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల్లో గ్రామాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన పార్లమెంటు అభివృద్ధి కొరకై వేల కోట్ల నిధులు కేటాయిస్తున్నాడని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ అభ్యర్థు లను గెలిపిస్తే పది లక్షల రూపా యలు ప్రతి సంవత్సరం సొంతం గా ఫండింగ్ పెడతానని ప్రజలకు తెలియజేయుతున్నాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## పత్రం కోల్పోయినట్లు ప్రకటన

నేను దొంతుల లలిత (భర్త: శ్రీనివా స్), ముస్తాబాద్ గ్రామం,8-89/5B నివాసిని. నా వద్ద ఉన్న క్రిందిఆస్తి పత్రం అనుకోకుండా కోల్పోయినాను. కోల్పోయిన పత్ర వివరాలు: డాక్యు మెంట్ నంబర్:588/2003,CD వాల్యూం:105,SRO:సిరిసిల్ల, పత్ర రకం:Sale Deed,కొనుగోలు వారు: అన్నం వెంకట నర్సింహారెడ్డి, అమ్మిన వారు: రుద్రోజి నర్సింహాచారి నమోదు తేదీ: 11-03-2003 పై పత్రం కోసం ఎంతో వెతికినా దొరకలేదు.ఎవరైనా ఈ పత్రాన్ని కనుగొన్న పక్షంలో, దయచేసి క్రింద ఇచ్చిన మొబైల్ నంబర్‌కు తెలియజ యగలరు.

**సంప్రదించవలసిన నంబర్:**
**7730877380**
**దొంతుల లలిత**
**భర్త: శ్రీనివాస్**
**చిరునామా: ముస్తాబాద్**
**తేదీ:29/11/2025**

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారిం చుకో వలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడికి పీహెచ్‌డీ

సూర్య, కరీంనగర్



ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) వృక్షశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు మరియు సూక్ష్మజీవశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రౌతు రాధాకృష్ణ వృక్షశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. మహారాష్ట్రలోని శ్రీ రామానంద తీర్థ మరాఠవాడ విశ్వవిద్యాలయంలో "ఇంటిగ్రేటెడ్ మేనే జ్మెంట్ ఆఫ్ సీడ్ బార్నే ఫంగల్ డిసీజెస్ ఆఫ్ పిజన్ పీ" అంశంపై ఐదేళ్ల పాటు పరిశోధనలు నిర్వహించి విజయవంతంగా డిగ్రీని సాధించారు.డా. రాధాకృష్ణకు గైడ్‌గా ప్రొఫెసర్ డా. ఎన్. జగన్మోహన్ రెడ్డి, సహ గైడ్‌గా ప్రొఫెసర్ పి.వి. పవర్ మార్గదర్శనం అందించారు. విశ్వవిద్యాలయ సైన్స్ డీన్ డా. బి.ఎస్. సుర్వా పీహెచ్‌డీ అవార్డును ప్రకటించారు.ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ డా. పి. నితిన్, వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. తిరుకోవెల శ్రీనివాస్‌తో పాటు అనేక మంది అధ్యాపకులు ఆయనను అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కడారు సురేందర్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.కుటుంబ సభ్యులు ఆకుల శ్రీలత, రౌతు మేఘన, రౌతు సాయికిరణ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ కుటుంబ సహకారం, సహచరుల ప్రోత్సాహం, నిరంతర పరిశోధనాభిలాషతో కరోనాకాలం నుంచి కష్టపడి పనిచేసిన ఫలితం ఇదిఅని ఆనందం వ్యక్తం చేశారు.

## అచీవర్స్ హైస్కూల్లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

సూర్య, కరీంనగర్ టౌన్



అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137A, అచీవర్స్ స్కూల్ వాసుదేవ హాస్పిటల్ మరియు సిద్ధి ఐ కేర్ సంయు క్తంగా స్థానిక అచీవర్ స్కూల్ నందు ఉచిత మెగా కంటి వైద్య శిబిరము శనివారం ప్రారంభించబడింది. ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్స్ ఇంట ర్నేషనల్ డైరెక్టర్, వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీని వాస్ మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులలో కంటిలోపము సర్వసాధా రణము అయిందని విటమిన్, పోషకాహారం లోపించడం వల్ల కంటి చూపు తగ్గిపోతుందని తెలిపారు. అందువల్ల విద్యార్థులందరూ తప్పనిసరిగా తాజా ఆకుకూరలు మంచి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు.ఈ మెగా వైద్య శిబిరములో అచీవర్స్ పాఠశాలలోని సుమారు 1000 మంది విద్యార్థులకు ఈ ఉచిత పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, జిల్లా గవర్నర్, అచీవర్స్ స్కూల్ ప్రిన్సిపల్ చెరిమల వెంకటేశ్వర్లు, డాక్టర్ వై. జ్యోతి ఆప్తాల్మాలజిస్ట్ సిద్ధి ఐ కేర్, అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ లీడర్స్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, కొంజర్ల మహేష్, పులాల శ్యామ్, విద్యాసాగర్ రెడ్డి, సుధాకర్, పండుగ నాగరాజు, అడ్వకేట్ సుద్దపల్లి ప్రసాద్, నాజియా, రేణుక, అలయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

సూర్య, కరీంనగర్



కరీంనగర్ పోలీస్ కమీష నరేట్ పరిధిలో సుదీర్ఘకాలం పాటు విశేష సేవలందించిన ఇద్దరు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం శనివారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఆర్.ఎస్సై కాంతయ్య ఏ.ఆర్. పోలీస్ హెడ్ క్వార్టర్స్ విభాగం నుండి, ఎస్సై అజ్మత్ కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి పదవీ విరమణ పొందారు.కరీంనగర్ డీసీపీ భీంరావు ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ గారు మాట్లాడుతూ, అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (సంక్షేమం) మేడ కిరణ్ కుమార్, కరీం నగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నేతలు

సూర్య, తిమ్మాపూర్



ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్న వారిలో జుట్టు భాస్కర్, జుట్టు శేఖర్, మధు, నరేష్, సింగిరెడ్డి మనోహర్ రెడ్డి, బట్టు లక్ష్మణ్, నవీన్,అశోక్, ఒరుగంటి రవి, రాజు, వినోద్, పర్శరాములు, జెరిపోతుల అభిలాష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరిన వారంతా పార్టీశ్రేణులతో కలిసి మెలిసి పని చేయాలని కోరారు.ముఖ్యంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతల గెలుపు కోసం కృషి చేయా లన్నారు. పంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయాలంటే పంచాయతీలను కైవసం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఉట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పత్తికుంటపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బి.తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు ఎల్కు రామస్వామి, నగేష్, జి.నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పట్టణంలో లైబ్రరీ ఏర్పాటు

### - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్

సూర్య, కరీంనగర్ టౌన్



కరీంనగర్ జిల్లా కొత్త పల్లి పట్టణంలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.వారి వినతిపై స్పందించిన చైర్మన్ సత్తు మల్లేష్ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కొత్తపల్లి పట్టణ కేంద్రంలో లైబ్రరీను తప్పకుండా ఏర్పాటు చేస్తామని స్పష్ట మైన హామీ ఇచ్చారు. త్వరలోనే కొత్తపల్లి ప్రజలకు ఒక మంచి లైబ్రరీ అందుబాటులోకి రానుందని ఆయన పేర్కొన్నారు.కలిసిన వారిలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, కొత్తపల్లి సీసీ స్టోర్ మాజీ అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి మొహ్మద్ ముజాహిద్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు వికార్ అహ్మద్ ఖాన్, మీడియా సెల్ అధ్యక్షులు భూస వీరేశం, చిట్యాల బీరయ్య, రాపర్తి రాజు తదితరులు ఉన్నారు.

## ఛలో సమాచార భవన్‌ను విజయవంతం చేయండి

సూర్య, హుజూరాబాద్



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తలపెట్టిన ఛలో సమాచార భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్, జిల్లా కార్యదర్శి కె. బాపురావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్న జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదని అన్నారు. కనీసం కొత్త అక్రిడేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇళ్ల స్థలాల ఊసే లేదని, ఆరోగ్య బీమా పథకం అటకెక్కిందన్నారు. డిమాండ్ల సాధనకై డిసెంబర్ 1 న జరిగే ధర్నాలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# బీసీల కోసం పోరాటం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## - సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య, ధర్మపురి:**

బీసీల కోసం నిజమైన పోరాటం చేస్తూ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంత్రి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేటీఆర్ బీసీల పేర్లు చెప్పుకుంటూ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారనీ అన్నారు. అసెంబ్లీలో అన్ని పార్టీల ఏకాభిప్రాయంతో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్యంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్‌కి ముఖ్యమైన ఈ తీర్మానం వచ్చినప్పుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా సభకు రాకపోవడం ప్రజలు గమనించాలన్నారు. బీసీల కోసం మాటలు చెప్పడం సులువు, కానీ అసెంబ్లీలో హాజరై మద్దతు ఇవ్వడం ముఖ్యమైనది. అది బీఆర్ఎస్ చేయలేదని మంత్రి తీవ్ర స్థాయిలో విమర్శించారు. మా పార్టీ పక్కా బడుగు, బలహీన,



వెనుకబడిన వర్గాల పార్టీ. మా నాయకుడు అన్ని వర్గాలను బీసీ నుండి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వరకు కలుపుకుపోయే నాయకుడనీ అన్నారు. ఈ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం సామాజిక న్యాయం, సమానత్వమని తెలిపారు. అవకాశాల పంపిణీ కోసమని జగిత్యాల జిల్లా అధ్యక్షుడుగా ఒక బీసీ నాయకుడిని నియమించడం జరిగిందని, ఇది మా పార్టీ వైఖరి, మా తత్వం, మా నిబద్ధత అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా దూసుకుపోతోందన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, నీటి సదుపాయాలు, సంక్షేమ పథకాలు ప్రతి విషయంలో ప్రజలు మార్పును స్పష్టంగా చూస్తున్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. డబుల్ బెడ్‌రూం గృహాలు, గ్రాప్ పథకాలు, మహిళలకు ఆర్థిక శక్తివంతం, రైతు లకు భరోసా ప్రతి రంగంలో నిర్ణయాలు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగానే ఉన్నాయని వివరించారు. బీసీల అభివృద్ధి మాటల్లో కాక పనిలో ఉండాలన్నారు. ఈ రాష్ట్రంలో రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా బీసీలను బలోపేతం చేయడానికి మేము తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల మద్దతు వస్తోందనీ బలహీన వర్గాల కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు కుంట సుధాకర్, సీపతి సత్యనారాయణ, సుముక్, రఫీయుద్దీన్, చిలుముల లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు పెంచుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26

**సూర్య, కరీంనగర్**

విద్యార్థులు ప్రకృతితో మమేకమవుతూ సమాజానికి మేలు చేసే ఆవిష్కరణలు, ప్రాజెక్టులు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ



గర్వకారణం అని అన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్‌లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ప్రకృతితో మానవ జీవితం అనుసంధానించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్థకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజ



నీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్. భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**- ఈవో ఎల్ రమాదేవి**

**- భీమన్న ఆలయంలో సౌకర్యాల పరిశీలన**

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ, దృశ్య సౌకర్యాలపై ఆలయ ఈవో రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రారంభించిన సేవా టికెట్లు, క్యూలైన్లు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన పలు సౌకర్యాలను పరి శీలిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వారి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ ఎడ్ల శివ సాయి, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

# తాళం వేసిన రెండు ఇండ్లలో చోరీ

**సూర్య, కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని రవీంద్ర రోడ్డు లోని ఇల్లుటప్పు భూమయ్య ఇంటిలోకి గుర్తు తెలియని దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఒక బంగారు చైను ఒక బంగారు ఉంగరం వెండి పట్టగొలుసులను దొంగలించుకుని పోయినారు, అలాగే కాలేజ్ గ్రౌండ్ దగ్గరలోని కటకం రాజారాం ఇంటిలోకి గుర్తు తెలియని దొంగలు తాళం పగలగొట్టి ప్రవేశించి కబోర్డ్ లో దాచిన ఐదు బంగారు ఉంగరాలు ఒక్క జత చెవి కమ్మలు ఒక జత వెండి కాళ్ళ కడియాలు ఎత్తుకెళ్లినారు. ఇల్లు టప్పు భూమయ్య, కటకం రాజా రాం దరఖాస్తు మేరకు ఎస్సై చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాజారాం తండా లో ఒకే ఒక్క నామినేషన్

**సూర్య - కథలాపూర్**




మండలంలోని రాజారాం తండా లో సర్పంచ్ పదవికి ఒకే ఒక్క నామినేషన్ వచ్చినట్టు ఎంపిడిఓ శంకర్ నాయక్ తెలిపారు. శనివారం సర్పంచ్ పదవికి చివరి రోజు కావడంతో రాజారాం తండా గ్రామం నుండి భూక్యా తిరుపతి నాయక్ మాత్రమే నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు. పలు గ్రామాల్లో పదుల సంఖ్యలో సర్పంచికి, వార్డు సభ్యులకు నామినేషన్ దాఖలు అయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అబ్జర్వర్ రమేష్ సందర్శించారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పాడి పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన రెడ్డిరాజుల ఓదెలు శనివారం మృతి చెందగా తమ నాయకులతో పాటు రజక కులస్తుల ద్వారా సమాచారం అందుకొన్న స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యలను ఓదార్చి, మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు స్థానిక నేతలు మాజీ సర్పంచ్ నీల కుమార్, తాళ్ళపల్లి మహేష్, ఓరెం క్రాంతితో పాటు తదితరులు ఉన్నారు.

# సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపాలి

## - జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి - పలు స్కానింగ్ సెంటర్ల పరిశీలన - ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**సూర్య, కోరుట్ల**



ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు. శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గర్భిణీ మహిళలకు సేవలు ఏవిదంగా అందుతున్నాయని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు. తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశవర్కర్, ఏఎన్ఎం, సూపర్ వైసర్ల పనితీరు గురించి తెలుసుకున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను, ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు. సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి, వైద్యురాలు చైతన్య సుధ, విజయలక్ష్మి వైద్యులు వినోద్, రమేష్, హెల్త్ ఎడ్యుకేటర్ భూమేష్, శంకర్ సూపర్వైసర్ ధనుంజయ్, నాగభూషన్ ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్, రబ్బానీ రియాజ్, సాజిద్ ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

**- పలు స్కానింగ్ సెంటర్ల తనిఖీ**

స్కానింగ్ సెంటర్ల తనిఖీ నిర్వహించి నామ్స్ ప్రకారం అన్ని నిబంధనలు పాటించాలని, లింగ నిర్దారణ పరీక్షల సమయంలో గోప్యత పాటించాలని, అలాంటి గోప్యత పాటించకుంటే చట్టరీత్య కేసులు నమోదు చెపిస్తామని, వారు శిక్షార్హులేనని ఉప వైద్యాదికారి జైపాల్ రెడ్డి ఈ సందర్బంగా ఆదేశాలు జారీ చేశారు.



# ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**- ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓ శిక్షణలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**



గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓలకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులపై పునఃశ్చరణ కల్పించేందుకు శనివారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగరూకతతో నిర్వర్తించాల్సి ఉంటుందని, నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించవచ్చని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ తరగతుల్లో సూచించే అంశాలను శ్రద్ధగా విని ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరువాల్సి ఉందని, ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటించాలని. అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షర క్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. వెంటదివెంట రోజువారీ రిపోర్టులను పంపించాలని, అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు "నోటా" సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పిదాలను తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు, డీఎల్పీఓ శ్రీనివాస్, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ 16వ దీక్షా దివస్ కార్యక్రమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



16వ దీక్షా దివస్ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ మార్కు ఫెడ్ చైర్మన్ లోక బాబు రెడ్డి, మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలోనే కాదు, భారత రాజకీయాల్లో ఒక మహత్తర మలుపు అని పేర్కొన్నారు.ఆ దీక్ష ప్రజల్లో పెరిగిన తెలంగాణ ఆత్మగౌరవ జ్వాలను మరింతగా రగిలించి, సమూహ స్ఫూర్తిని పెంచి, చివరికి తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం కోసం తన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని, వారి ఆశయాలను నెరవేర్చడం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో పాటే ఉండి పనిచేస్తుందని అన్నారు. 16 సంవత్సరాలు గడిచినా, తెలంగాణ కోసం చేసిన ఆ దీక్షా స్ఫూర్తి మరింతగా పెరిగిందని, అదే భావంతో ప్రజాసేవను కొనసాగించడం తమ బాధ్యత అని తెలిపారు. గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని,అమరవీరుల ఆశయాలను నెరవేర్చడానికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ వారోత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. శనివారం ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ సంఘాల కు జిల్లా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యము వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి రాజ్యాంగం పుస్తకాన్ని కానుక గా ఇవ్వాలన్నారు. కుటుంబం ను యూనిట్ గా తీసుకొని తల్లి దండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహన కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన అవగాహన చైతన్య ము కలిగించాలన్నారు. ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు రాజ్యాంగం ను పాఠ్యంశముగా ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, మైనారిటీ నేతలు ఎం. డి. యాకూబ్, పుత్రయ్య, మహిళా జేఏ సీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, సీనియర్ సిటిజన్స్ కమిటీ జిల్లా మెంబర్ పబ్బా శివానందం, విద్యార్థి జేఏ సి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి, యువజన జేఏ సీ జిల్లా నేతలు కూసరి అనిల్ కుమార్,పంబాల రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డిస్పెన్సరీ ని తనిఖీ చేసిన సిఎంఓఏ డా.కిరణ్ రాజ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 సెంటినరీకాలనీ డిస్పెన్సరీని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిస్పెన్సరి ని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. అన్ని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఇంచార్జ్ స్టాఫ్ నర్స్ దుబ్బాక జ్యోతి రెడ్డి, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా ప్రజావాణిలో మార్పులు

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సన్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ లోని 25 వ నంబర్ (ప్రజావాణి మిని సమావేశ మందిరం) లో దరఖాస్తులు స్వీకరణజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.ప్రతీ సోమవారం నిర్వహించేప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఈ కార్యక్రమంలో కొన్ని మార్పులు చేయడం జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.సంబంధిత అధికారులందరూ ఎన్నికల విధుల్లో పాల్గొనాల్సి ఉండటం వల్ల, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ తాత్కాలిక మార్పులు చేపట్టినట్లు తెలిపారు. దీనికనుగుణంగా 2025 డిసెంబర్ 1, 8, 15 తేదీల సోమవారాల్లో, ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను కలెక్టరేట్ లోని ప్రజావాణి మిని సమావేశ మందిరంలో స్వీకరించబడతాయని కలెక్టర్ వెల్లడించారు.గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణతో పాటు ప్రజల సమస్యలను కూడా సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలు, వినతులను నిర్ణీత తేదీలలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల అక్రమ ఫీజులు వసూలుపై చర్యలు తీసుకోవాలి

**- ఎబివిపి జిల్లా కన్వీనర్ పూసల విష్ణు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ వాగేశ్వరి ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్‌లో ఫ్రీ సీట్లు పొందిన పాలిటెక్నిక్ విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నందుకు నిరసనగా విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఎబివిపి ధర్నా నిర్వహించింది.ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడుతూ, అడ్మిషన్ సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ వర్తిస్తుందని చెప్పి, జాయినింగ్ తర్వాత ఫ్రీ%-%మెరిట్ విద్యార్థులపై ఫీజుల కోసం ఒత్తిడి తెస్తున్న కళాశాల యాజమాన్యం తక్షణమే అక్రమ వసూళ్లు ఆపాలని డిమాండ్ చేశారు. ఫీజులు కట్టకపోతే మిడ్ ఎగ్జామ్స్‌కు అనుమతి ఇవ్వమన్న ధోరణి విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోందన్నారు. జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇదే పరిస్థితి నెలకొన్నందున జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చిప్ప యోగేష్, సంయుక్త కార్యదర్శులు ఆకాష్, ప్రశాంత్, ఉపాధ్యక్షులు ప్రదీప్, రాహుల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని చేనేత సంఘ ఆవరణలో శనివారం మార్కండేయ స్వామి మాల ధారణ పోస్టర్ ను పద్మశాలి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి పురోహిత సంఘం మార్కండేయ స్వామి, మాలధారణ దీక్ష గురు స్వామి మార్గదర్శకులు, పద్మ కులరత్న చిలుక నరసప్ప మాట్లాడుతూ... మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకొని డిసెంబర్ 10 నుండి 21 వరకు పద్మశాలీలు మాలలు వేసుకొని దీక్షను విరివింప చేయాలని అన్నారు. దీక్షలు స్త్రీలు, పురుషులు, వయసు బేధం లేకుండా అన్ని కులంలో భక్తిపరులు వేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్, ఉపాధ్యక్షుడు వేముల యాదగిరి, సబ్బని రాజేంద్రం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, ముసం వెంకన్న, ఇప్పలపల్లి చంద్రశేఖర్, కుడికాల సాయి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 3 నుండి 5 వరకు సర్పంచ్ వార్డు మెంబర్ల నామినేషన్ల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల మూడోదశ నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 3 నుండి 5 వరకు, ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని మండల ఎంపీ డీవో రాజేశ్వరరావు తెలియజేశారు. నామినేషన్‌ల ఉపసంహరణ డిసెం బర్ 9 నాడు ఉంటుందని, ఎన్ని కలు డిసెంబర్ 17 నాడు ఉదయం 7 గంటల నుండి మధ్యా హ్నం 1 వరకు జరుగుతాయని, అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ మొదలుపెట్టి ఫలితాలను కూడా విడుదల చేస్తామన్నారు. కావున నామినేషన్లు వేయదలచిన అభ్యర్థులు సంబం ధిత ధ్రువపత్రాలతో రాగలరని కోరుచున్నారు.

# నేడు జరిగే బీసీల ధర్మ యుద్ధ పోరాట సభను విజయవంతం చేయండి

**- ఊటూరు గ్రామంలో బీసీల కార్యవర్గ సమావేశం**

**సూర్య, మానకొండూర్**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు హైదరాబాదులో ఆదివారం(నేడు) జరగబోయే బీసీల ధర్మ యుద్ధ పోరాటానికి బీసీల మందిరం వేలాదిమందితో ఇందిర పార్క్ వద్దకు తరలివెళ్లి సంఘీభావం తెలపాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ అన్నారు. శనివారం మానకొండూరు మండలం లోని ఊటూరు గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి పూరెళ్ల చంద్రమౌళి గౌడ్ ఆధ్వర్యంలో బీసీల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ హాజరయ్యారు. ముందుగా గ్రామంలో ఉన్న



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాగుల కనక య్య గౌడ్ మాట్లాడుతూ బీసీల నినాదం మేమెం తో మాకంత ఓటు మాదే సీటు మాదే,గ్రా మస్థాయి నుండి ఢిల్లీ వరకు అనే నినాదంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు అన్ని గ్రామాలలో బీసీలను చైతన్యం చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి గ్రామంలో మన బీసీ ఓటు మనమే వేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పూరెల్ల చంద్రమౌళి గౌడ్ ఆధ్వర్యంలో ఊటూరు గ్రామానికి చెందిన 100 మంది బీసీ సంక్షేమ సంఘంలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ కండువా కప్పి ఆహ్వాని ంచారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి లక్ష్మి, మండల అధ్యక్షులు దిలీప్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు వీరగోని వరలక్ష్మి, మోతె సదయ్య, పల్లెర్ల మల్లేష్, బల్ల నాగరాజు, అల్లపు సంపత్, నిమ్మతి సంపత్, నల్లగాశే అశోక్, దయ్యాల నాగరాజు, దొమ్మటి సదయ్య, పల్లెర్ల శ్రీరంగం, దొనకన మహేష్,మూల అభినవ్, పోచంపల్లి కుమారు, పోచంపల్లి ఓదెలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

# ఆల్ ఇండియా పోలీస్ మీట్ కు ఎంపికైన వినీత్

**సూర్య, హుజురాబాద్**



గుజరాత్ రాష్ట్రంలోని రాజ్ కోట్ లో త్వరలో జరగ నున్న ఆల్ ఇండియా హాకీ పోలీస్ మీట్ లో హుజు రాబాద్ పట్టణానికి చెందిన హాకీ క్రీడాకారుడు మోట పోతుల వినీత్ ఎంపికయ్యాడు. డిసెంబర్ 4వ తేది నుండి 15 వ తేది వరకు రాజ్ కోట్ లో జరగనున్న ఆల్ ఇండియా హాకీ పోలీస్ మీట్ లో హైదరాబాద్ స్పెషల్ అర్మడ్ రిజర్వులో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మోట పోతుల వినీత్ పోలీస్ టీం తరఫున హాకీ ఆడనున్నాడు. కాగా మోటపోతుల వినీత్ హాకీ లో అత్యంత ప్రతిభావం తుడైన క్రీడాకా రుడుగా పేరు పొందాడు. మన రాష్ట్రం తరఫున జాతీయ స్థాయి హాకీ పోటీలలో ఇప్పటి వరకు 18 సార్లు పాల్గొన్నాడు. ఆల్ ఇండియా పోలీస్ హాకీ మీట్ కు రెండవసారి ఎంపికయ్యాడు. వినీత్ తండ్రి రమేష్, సోదరులు వినయ్, విక్రమ్, విపుల్ లు కూడా హాకీ క్రీడాకారులు కావడం విశేషం. పోలీస్ టీంకు వినీత్ ఎంపిక కావడం పట్ల హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్, హాకీ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, క్లబ్ హుజురాబాద్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కార్యదర్శి బొడిగె తిరుపతి, ఉపాధ్యక్షుడు భూసాల శంకర్, క్రీడాకారులు సాదుల శ్యామ్, సజ్జు, సాయి కృష్ణ, విక్రమ్, రాజేష్, సాంబరాజు, వంశీ, వినయ్, పరబ్రహ్మం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు కోడింగ్ కృత్రిమ మేధా నైపుణ్యాలను నేర్చుకోవాలి

**- మానసిక వికాసం, కృతిమ మేధస్సుపై అవగాహన**

**సూర్య, మానకొండూరు**



విద్యార్థులు కోడింగ్ కృత్రిమ మేధా నైపుణ్యాలు అలవర్చుకోవాలని ఆల్ ఇండియా పోలీస్ ట్రైనర్ మానసిక వికాస శిక్షకుడు డాక్టర్ విజయ రఘురామరాజు విద్యార్థులకు సూచించారు. శనివారం దేవంపల్లి సాంఘిక సంక్షేమ ప్రతిభ గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎలా లక్ష్యాలు ఏర్పరచుకోవాలి, ఆ లక్ష్యాలు సాధించడంలో మనం ఎలా కష్టపడాలి, విద్యార్థులు చదివే విధానంలో మెళకువలు, ఇతరులతో సరి పోల్చుకోకూ డదని, గవర్నమెంట్ ఉద్యోగాలు ఎలా సాధించాలి, ఎలా చరిత్ర సృష్టించాలి, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా పెంచుకోవాలి, గొప్పవాళ్ళ జీవిత చరిత్రను వివరిస్తూ విద్యార్థులకు అవగా హన కల్పించారు. కృత్రిమ మేధస్సు నిపుణుడు మరియు శిక్షకుడు జి అశోక్ విద్యార్థులకు కృత్రిమ మేధస్సుపై అవగాహన కల్పిస్తూ కృత్రిమ మేధస్సు యొక్క ఉపయోగాలు, అవి ఏ ఏ రంగాలలో ఉపయోగిస్తున్నారు, భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగ అవకాశాలు దీని ద్వారా పొందవచ్చును అని తెలియజేస్తూ, కోడింగ్, కృత్రిమ మేధా సదస్సు లాంటి నైపుణ్యాలు నేర్చుకో వాలని దీని ద్వారానే ఉద్యోగాలు భవిష్యత్తులో ఉంటాయని విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానాచార్యులు గోలి జగన్నాథం మాట్లాడుతూ మానసిక వికాస నిపు ణుడు మరియు కృత్రిమ మేధస్సు నిపుణులు చెప్పిన విషయాలు విద్యా ర్థులు పాటిస్తూ వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గోలి జగన్నాథం, వైస్ ప్రిన్సిపాల్ ఆది కొమురయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. రేణుక అధ్యాపకులు శివప్ర సాద్, మనోహర్, ఉపాధ్యాయ కార్యదర్శి నరసింహ చారి, కార్యాలయ పర్యవేక్షకులు గుర్రం శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గ్రామంలో బీసీల కార్యవర్గ సమావేశం

**సూర్య, మానకొండూరు**



మానకొండూరు మండలం ఊటూరు గ్రామంలో మానకొం దూరు మండల ప్రధాన కార్యదర్శి పూరెల్ల చంద్రమౌళి గౌడ్ ఆధ్వర్య లో బీసీల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ముఖ్య అతిథిలుగా విచ్చేసి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నాగుల కనకయ్య గౌడ్ మాట్లాడుతూ బీసీల నినాదం మేమెంతో మాకంత ఓటు మాదే సీటు మాదే గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు అనే నినాదంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు అన్ని గ్రామాలలో బీసీలను చైతన్యం చేయడానికి శ్రీకారం చుట్టామని ప్రతి గ్రామంలో మన బీసీ ఓటు మనమే వేసుకోవాలని పిలుపునిచ్చారు. రేపు జరగబోయే బీసీల ధర్మ యుద్ధ పోరాటానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు మనమందరం వేలాది మందితో ఇందిర పార్క్ వద్దకు తరలివెళ్లి సంఘీభావం తెలపాలని అన్నారు. అనంతరం ఊటూరు గ్రామానికి చెందిన 100 మంది బీసీ సంక్షేమ సంఘ ం లో చంద్రమౌళి గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షు లు ఎడ్ల సురేందర్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి లక్ష్మి మానకొండూరు మండల అధ్యక్షులు దిలీప్ కుమార్ మానకొండూరు మండల మహిళా అధ్యక్షురాలు వీరగోని వరలక్ష్మి తోపాటు మూత సదయ్య పల్లెర్ల మల్లేశం డాక్టర్ మహేష్ డాక్టర్ శ్రీరంగం అల్లెపు సంపత్ దయ్యాల నాగరాజు తో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలి

**-ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో సివిల్ విభాగంలో డిజిఎం గా విధులు నిర్వహిస్తున్న జి.ధనంజయ శనివారం ఏజిఎంగా పదోన్నతి పొంది అదే రోజు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను ఆర్జీ-2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిఎం బండి వెంకటయ్య, ఎస్ఓటు జీఎం రాముడు, అధికార ప్రతినిధి అరవింద్ రావు లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. జిఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ సుమారు 36 సంవత్సరాలు సుదీర్ఘకాలం సింగరేణి సంస్థ లో విధులు నిర్వహించి, క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందిన ధనుంజయ గారు చేసిన పనులను గుర్తుచేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియూసి ఆర్జీ-2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సివిల్ డీజీఎం బాల్ రెడ్డి, ఐఈడీ డిజిఎం చక్రవర్తి, ఫైనాన్స్ డీజీఎం రామచంద్ర, క్వాలిటీ డిజిఎం సుభాష్, అఫిషియేట్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ సురేష్ బాబు, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, డివైపిఎం వంశీ, వేణు, ఎస్టేట్ ఆఫీసర్ సునీత, ఐటీ మేనేజర్ అశ్విని, అకౌంట్ ఆఫీసర్ శిరీష, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ మహేందర్, జూనియర్ ఇన్స్పెక్టర్ పీపీ రాజయ్య తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, నాయకులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో కలర్స్-డే వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో కలర్స్-డే వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి తరగతి విద్యార్థులు వివిధ రంగుల దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్- సౌమ్య కలర్స్-డే గురించి చక్కని సందేశాన్ని అందించారు. అదే విధంగా ప్రతి విద్యార్థి జీవితంలో గొప్ప వ్యక్తులుగా స్థిరపడి మన పాఠశాలకు, మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా కమాన్ పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్ హాజరై పెద్దపల్లి లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో విజయం సాధించిన విద్యార్థు లకు మెడల్స్ ప్రశంస పత్రాలను అందజేశారు. పాఠశాలలో నిర్వహించిన చేతి వ్రాత పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఛలో సమాచారభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, బాపూరావు**

**సూర్య, కొత్తపల్లి ,కరీంనగర్ రూరల్**





జర్నలిస్టుల సమస్యలు పరిష్కరి ంచాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తలపెట్టిన చలో సమా చార భవన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు నల్లగొండ సత్తయ్య కుడుతాడి బాపూ రావులు కోరారు. శనివారం కరీంనగర్ ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇళ్లస్థలాల ఊసే లేదని, ఆరోగ్య భీమా పథకం అటకెక్కిందన్నారు. చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయన్నా రు. కొత్త అక్రెడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, ఆరోగ్య భీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలన్నారు. సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరహా పత్రికలను ఆదుకో వాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్నారు. అడ్వర్టయిజ్మెంట్ ల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి. ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ ఒకటిన జరిగే ధర్నాలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు నిట్టూరు విద్యార్థులు ఎంపిక

**సూర్య - పెద్దపల్లి రూరల్**



నవంబర్ 21నుంచి 26 వరకు పెద్దపల్లి జిల్లా ట్రినిటీ ప్రైమరీ శిక్షణ పొంది అలాగే బాలుర 17 నుంచి 26 కటారం శిక్షణ పొంది ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్స్ ఖో ఖో లో టీన, బాలసాని సిరి, బుసనవేణి వినయ్, సాగల సంజయ్ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పటాన్చెరు లో సంగారెడ్డి లో 28 నుండి 30 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్లనున్నా రు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నిట్టూరు ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య గారు పి ఈ టి పిట్ట భాస్కర్ సిఆర్పి కుంబాల సుధాకర్ మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

# ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**- ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓ శిక్షణలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**సూర్య నిజామాబాద్,జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆర్.ఓలు, ఏ.ఆర్.ఓలకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులపై పునఃశ్చరణ కల్పించేందుకు శనివారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను ఎంతో జాగరూకతతో నిర్వర్తించాల్సి ఉంటుందని, నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించవచ్చని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ తరగతుల్లో సూచించే అంశాలను శ్రద్ధగా విని ఆకళింపు చేసుకోవాలని, ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన హ్యాండ్ బుక్ (కర దీపిక) ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని అన్నారు. గ్రామ



పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరువాల్సి ఉందని, ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటించాలని. అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని అభ్యర్థి పేరును అక్షర క్రమం కోసం పరిగణలోకి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. వెంటదివెంట రోజువారీ రిపోర్టులను పంపించాలని, అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన మీదట బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా రూపొందించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు "నోటా" సింబల్ ను కూడా తప్పనిసరిగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పిదాలను తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా పంచాయతీ అధికారి డి.శ్రీనివాస్ రావు, డీఎల్పీఓ శ్రీనివాస్, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ 16వ దీక్షా దివస్ కార్యక్రమం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



16వ దీక్షా దివస్ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ మంత్రి రాజేశం గౌడ్, మాజీ మార్కు ఫెడ్ చైర్మన్ లోక బాబు రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, డీసీఎంస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలోనే కాదు, భారత రాజకీయాల్లో ఒక మహత్తర మలుపు అని పేర్కొన్నారు.ఆ దీక్ష ప్రజల్లో పెరిగిన తెలంగాణ ఆత్మగౌరవ జ్వాలను మరింతగా రగిలించి, సమూహ స్ఫూర్తిని పెంచి, చివరికి తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం కోసం తన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని, వారి ఆశయాలను నెరవేర్చడం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో పాటే ఉండి పనిచేస్తుందని అన్నారు. 16 సంవత్సరాలు గడిచినా, తెలంగాణ కోసం చేసిన ఆ దీక్షా స్ఫూర్తి మరింతగా పెరిగిందని, అదే భావంతో ప్రజాసేవను కొనసాగించడం తమ బాధ్యత అని తెలిపారు. గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని,అమరవీరుల ఆశయాలను నెరవేర్చడానికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ వారోత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. శనివారం ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ సంఘాల కు జిల్లా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యము వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి రాజ్యాంగం పుస్తకాన్ని కానుక గా ఇవ్వాలన్నారు. కుటుంబం ను యూనిట్ గా తీసుకొని తల్లి దండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహన కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన అవగాహన చైతన్య ము కలిగించాలన్నారు. ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు రాజ్యాంగం ను పాఠ్యంశముగా ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, మైనారిటీ నేతలు ఎం. డి. యాకూబ్, పుత్రయ్య, మహిళా జేఏ సీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, సీనియర్ సిటిజన్స్ కమిటీ జిల్లా మెంబర్ పబ్బా శివానందం, విద్యార్థి జేఏ సి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి, యువజన జేఏ సీ జిల్లా నేతలు కూసరి అనిల్ కుమార్,పంబాల రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డిస్పెన్సరీ ని తనిఖీ చేసిన సిఎంఓఏ డా.కిరణ్ రాజ్

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 సెంటినరీకాలనీ డిస్పెన్సరీని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిస్పెన్సరి ని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. అన్ని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఇంచార్జ్ స్టాఫ్ నర్స్ దుబ్బాక జ్యోతి రెడ్డి, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సందర్భంగా ప్రజావాణిలో మార్పులు

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ లోని 25 వ నంబర్ (ప్రజావాణి మిని సమావేశ మందిరం) లో దరఖాస్తు లు స్వీకరణజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.ప్రతీ సోమవారం నిర్వహించేప్రజావాణి కార్యక్రమ ంలో భాగంగా, గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఈ కార్యక్రమంలో కొన్ని మార్పులు చేయడం జరిగినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.సంబంధిత అధికారులందరూ ఎన్నికల విధుల్లో పాల్గొనాల్సి ఉండటం వల్ల, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ తాత్కాలిక మార్పులు చేపట్టినట్లు తెలిపారు. దీనికను గుణంగా 2025 డిసెంబర్ 1, 8, 15 తేదీల సోమవారాల్లో, ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను కలెక్టరేట్ లోని ప్రజావాణి మిని సమావేశ మందిరంలో స్వీకరించబడతాయని కలెక్టర్ వెల్లడించారు.గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణతో పాటు ప్రజల సమస్యలను కూడా సమర్థవంతంగా పరిష్కరి ంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలు, వినతులను నిర్ణీత తేదీలలో సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల అక్రమ ఫీజులు వసూలుపై చర్యలు తీసుకోవాలి

**- ఎబివిపి జిల్లా కన్వీనర్ పూసల విష్ణు**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ వాగేశ్వరి ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్‌లో ఫ్రీ సీట్లు పొందిన పాలిటెక్నిక్ విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నందుకు నిరసనగా విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఎబివిపి ధర్నా నిర్వహించింది.ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడుతూ, అడ్మిషన్ సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ వర్తిస్తుందని చెప్పి, జాయినింగ్ తర్వాత ఫ్రీ%-%మెరిట్ విద్యార్థులపై ఫీజుల కోసం ఒత్తిడి తెస్తున్న కళాశాల యాజమాన్యం తక్షణమే అక్రమ వసూళ్లు ఆపాలని డిమాండ్ చేశారు. ఫీజులు కట్టకపోతే మిడ్ ఎగ్జామ్స్‌కు అనుమతి ఇవ్వమన్న ధోరణి విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోందన్నారు. జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇదే పరిస్థితి నెలకొన్నందున జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చిప్ప యోగేష్, సంయుక్త కార్యదర్శులు ఆకాష్, ప్రశాంత్, ఉపాధ్యక్షులు ప్రదీప్, రాహుల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరపత్రం ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలోని చేనేత సంఘ ఆవరణలో శనివారం మార్కండేయ స్వామి మాల ధారణ పోస్టర్ ను పద్మశాలి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత పద్మశాలి పురోహిత సంఘం మార్కండేయ స్వామి, మాలధారణ దీక్ష గురు స్వామి మార్గదర్శకులు, పద్మ కులరత్న చిలుక నరసప్ప మాట్లాడుతూ... మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకొని డిసెంబర్ 10 నుండి 21 వరకు పద్మశాలీలు మాలలు వేసుకొని దీక్షను విరివింప చేయాలని అన్నారు. దీక్షలు స్త్రీలు, పురుషులు, వయసు బేధం లేకుండా అన్ని కులంలో భక్తిపరులు వేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్, ఉపాధ్యక్షుడు వేముల యాదగిరి, సబ్బని రాజేంద్రం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, ముసం వెంకన్న, ఇప్పలపల్లి చంద్రశేఖర్, కుడికాల సాయి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3 నుండి 5 వరకు సర్పంచ్ వార్డు మెంబర్ల నామినేషన్ల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలోని 18 గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల మూడోదశ నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 3 నుండి 5 వరకు, ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని మండల ఎంపీ డీవో రాజేశ్వరరావు తెలియజేశారు. నామినేషన్‌ల ఉపసంహరణ డిసెం బర్ 9 నాడు ఉంటుందని, ఎన్ని కలు డిసెంబర్ 17 నాడు ఉదయం 7 గంటల నుండి మధ్యా హ్నం 1 వరకు జరుగుతాయని, అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ మొదలుపెట్టి ఫలితాలను కూడా విడుదల చేస్తామన్నారు. కావున నామినేషన్లు వేయదలచిన అభ్యర్థులు సంబం ధిత ధ్రువపత్రాలతో రాగలరని కోరుచున్నారు.

# మహా ధర్నాను విజయవంతం చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3న హైదరాబాదులో జరగనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే-ఐజేయూ పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు రాష్ట్రం ఏర్పడ్డాక తమ సమస్యల విషయంలో ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా డిసెంబర్ 3న హైదరాబాదులోని మాసాబ్ ట్యాంక్ రాష్ట్ర సమాచార కమీషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరిగే మహాధర్నాకు జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, క్రియాశీలక పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్, టికె.శ్రీనివాస్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, పెద్దపల్లి మండల అధ్యక్షుడు వీరమల్ల విద్యాసాగర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్ తో పాటు జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో...

# అని రణగర్జన చేసిన రోజు దీక్షా-దివస్

### - తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి - బీఆర్ఎస్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి

**సూర్య-గోదావరిఖని**




తెలంగాణ నలుదిశలను ఏకం చేసిన రోజు.. ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. అని రణగర్జన చేసిన రోజు.. కేసీఆర్ ఆమరణ దీక్షతో ఢిల్లీని వణికించిన రోజు.. తల్లి తెలంగాణకు వీరతిలకం దిద్దిన రోజు దీక్షా-దివస్ అని బీఆర్ఎస్ నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఇక్కడి ప్రధాన చౌరస్తాలో నవంబర్ 29 దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమరవీరుల స్తూపానికి నివాళి ఘటించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమచరిత వేల పుటల బృహత్ గ్రంథం. ఉద్యమ పథంలో కీలక పరిణామాలు, మరుపురాని సందర్భాలు కోకొల్లలు. కానీ రాష్ట్రసాధన ఉద్యమాన్ని మలుపుతిప్పి, గెలుపు వైపు నడిపించిన అరుదైన ఘట్టం.. దీక్షాదివస్ అని చెప్పుకొచ్చారు. ఒక బక్క పలుచని యోధుడు ఉక్కు సంకల్పంతో.. మహా ఋషిలా తపస్సు చేస్తూ.. మరణం అంచుల్లోకి పోతుంటే అగ్నిగుండమై భగ భగ మండిన రోజు దీక్షాదివస్ అని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం రణగర్జన చేసి కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష కు గల్లీ గల్లీనీ కదలి.. ఢిల్లీని వణికించిందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఐత శివ కుమార్, రమణ రెడ్డి, రవి నాయక్, బక్కి కిషన్, మెరుగు చంద్ర మొగిలి, జాహిద్ పాషా, కృష్ణ స్వామి, అనుముల కళావతి, పరుశ స్వాతి, రామస్వామి, అల్లి గణేష్, బోట్ల పోషం, బూరుగు వంశీక్రిష్ణ, అత్తరుదిన్, బోట్ల పోషం, ఉదయ్, శ్రీనివాస్ రావు, సిగిరి రాము, నడిపల్లి సాయి, షరీప్, తిరుమల్, గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్, కొండ సురేష్, అనిల్, పోయిల రవి, శ్యామ్, ప్రవీణ్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయకుల ఆలయంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

### - శరణు ఘోషతో మారుమోగిన గుండ్లపల్లి గ్రామం

**సూర్య గన్నేరువరం**



మండలంలోని గుండ్లపల్లి శ్రీ రంగనాయకుల ఆలయంలో గురు స్వామి దొమ్మట భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బేతల్లి రాజేందర్ రెడ్డి స్వామి, గుండ్ల పల్లి అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం మహా పడిపూజ కార్యక్రమం గురు స్వామి బాష్యం శ్రీనివాస్‌చే ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్, చిగురు మామిడి, కోహెడ, గన్నేరువరం మండలాలలోని వివిధ గ్రామాల అయ్యప్పలు అధిక సంఖ్యలో తరలివచ్చి పడిపూజలో పాల్గొన్నారు. స్వామియే శరణమయ్యప్ప శరణు ఘోషతో రంగనాయక ఆలయం గుండ్లపల్లి గ్రామం మార్మోగింది. అయ్యప్ప స్వాములు ఆలపించిన గీతాలతో భక్తి పారవశ్యం నెలకొన్నది. అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ, భక్తులకు సామూహిక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వామి దొమ్మాట భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బేతల్లి రాజేందర్ రెడ్డి, గుండ్లపల్లి భక్త బృందం కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన అయ్యప్ప స్వాములకు దాతలకు భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప పడిపూజ నిర్వహించిన గురు స్వామి దొమ్మాట భాస్కర్ రెడ్డి, బేతల్లి రాజేందర్ రెడ్డి స్వాములను మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డబ్ల్యూ జే ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్ స్వామి గుండ్లపల్లి అయ్యప్ప స్వాములతో కలిసి ఘనంగా సన్మానించారు.

## శాతవాహన యూనివర్సిటీలో ఘనంగా "దీక్షా దివస్" కార్యక్రమం

**సూర్య కరీంనగర్**



శాతవాహన యూనివర్సిటీలో "దీక్షా దివస్"ను పురస్కరించుకొని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పాలాభిషేకంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం, విద్యార్థి నాయకులకు పూలమాలలు వేసి దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష చరిత్రాత్మకమైందని, "దీక్షా దివస్" తెలంగాణ ప్రజల స్వాభిమానాన్ని గుర్తు చేసే రోజు అని పేర్కొన్నారు. పొన్నం అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ పిలుపుతో ప్రారంభమైన ఉద్యమంలో గులాబీ సైనికులుగా ముందుండి పోరాడిన గర్వాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, చిరుమిళ్ల రాకేష్, చల్లా హరిశంకర్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, అనేక మంది బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## మండల శివసేన - సేవా సమితి నూతన కమిటీ నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల "శివసేన-సేవా సమితి" నూతన కమిటీ నియామకం శనివారం జరిగింది. శివసేన-సేవా సమితి మండల గౌరవ అధ్యక్షులుగా పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, అధ్యక్షులుగా గన్నెవరపు రవి, ఉపాధ్యక్షులుగా బిల్లా వెంకటేశ్వర్లు నియమితులైనారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా దేవునారి చంద్రమౌళి, తూండ్ల శ్రీనివాస్, గుంపుల సతీష్, తాటికొండ రాజశేఖర్, గర్రెపల్లి సత్యం, జమాల్ పురి శ్యామ్ లాల్, చిర్ర సత్యం, ఎరువ సత్యరామ్, కూనారాపు సతీష్, కోరే ఐలయ్య, దయ్యాల చిన్న రమేష్, గొట్టే సంపత్, కాంపెల్లి రాజ శేఖర్, దేవ నాగరాజు, ఉమ్మల్ల అశోక్, సుద్దాల కృష్ణ మూర్తి, కుక్క సతీష్‌లు నియమితులైనారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న ఉద్యోగికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థ ఆర్జీ-3 జి.ఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందనున్న ఫైనాన్స్ విభాగంలో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సరోత్తమ్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ఇతర అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరోత్తమ్ సింగరేణి సంస్థలో 34 సంవత్సరాల 11 నెలల పాటు వివిధ గనులు, విభాగాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎంలు బండి సత్య నారాయణ, బి.వి.సత్య నారాయణ, విభాగాధిపతులు సి.జె.సురేఖ, బి.సుదర్శనం, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏరియా ఇంజనీర్ కు ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగుండం-3 ఏరియా లోని ఏరియా ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ, కార్పొరేట్ (ఈఅండ్ఎం) డైరెక్టర్ కార్యాలయానికి ఎస్వోటు డైరెక్టర్ గా బదిలీపై వెళ్తున్న వై.వి.శేఖర బాబు ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు శనివారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్వోటు జిఎం బి.వి. సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, రాజేంద్ర కుమార్, మురళి కృష్ణ, రాజారెడ్డి, సి.జె.సురేఖ, సుదర్శనం, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని అడిషనల్ డీసీపీ వెంకటరమణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా ఆయన హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో రికార్డులను, నిర్వహణ తీరును పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా, చెల్పూర్ వంటి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, హుజురాబాద్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులకు ఆర్థిక సహాయం చేయలేం

- అన్ని పార్టీల నుండి ఒకటే సమాధానం- ఎవరి ఖర్చులు వారే భరించాలి - గెలిచివస్తే అభివృద్ధికి తోడ్పాటు ఇస్తాం అధికార పార్టీ
- ప్రతిపక్ష పార్టీలది కూడా అదే రాగం, అదే తాళం! - పార్టీల నుంచి డబ్బుల్లేవని చెబుతుండడంతో ఖంగుతింటున్న ఆశావహులు
- పార్టీకి సేవచేసినా ఫలితం దక్కలేదని మనోవేదన

**సూర్య జూలపల్లి**

గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు వివిధ పార్టీల కీలక నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు జంకుతున్నారు. దశాబ్దాలుగా పార్టీకి నికార్సయిన కార్యకర్తగా ఉన్నా, ఎన్నికలకు వచ్చేసరికి డబ్బు ఖర్చుచేస్తేనే గెలుస్తారనే వాతావరణం వారి ఆశలకు తూట్లు పొడుస్తోంది.దశాబ్దాలుగా పార్టీ జెండా మోసి గుర్తింపు తెచ్చినా,ప్రస్తుత ఎన్నికల్లో పోటీ అవకాశం వస్తే అధినాయకులు ముందుండి అన్ని విధాలా అండగా ఉంటారనే నమ్మకంతో నాయకులు ఉన్నారు. అయితే అలాంటి ఆశలేవీ పెట్టుకోవద్దని,సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులకు ఎవరికీ తాము డబ్బు,మద్యం అందించలేమని, గెలిచివస్తే అభివృద్ధి పనులు చేసి పెడతామని అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు తేల్చిచెబుతుండడంతో ఆశావ హులు ఖంగుతింటున్నారు. అన్ని పార్టీల అధినాయకులు ఇదే చెబుతుండడంతో



డబ్బులేని నాయకులు పోటీకి వెనకంజ వేస్తున్నారు.పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థుల ఖర్చు భారీగా పెరిగిపోయింది. గత పదేళ్లలో వచ్చిన మార్పులు,పదవి వస్తేచాలు అని పోటీపడే అభ్యర్థులు ఎంతకైనా తెగించి ఉన్న ఆస్తులను విక్రయించి గ్రామాల్లో సర్పంచు లుగా పోటీచేసేందుకు సిద్ధమవుతుండడంతో ఖర్చుకు అదుపులేని పరిస్థితి నెలకొంది. చిన్నపంచాయతీ ల్లో సైతం ఒక్కో అభ్యర్థి గెలిచినా ఓడినా కనీసం రూ. 10లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోందని, గెలిచే అభ్యర్థి ఇంకో రూ. 2లక్షలు అదనంగాపోతే గెలవలేరని చెబుతున్నారు. పార్టీ క్యాడరును సైతం సంతృప్తిపరిస్తే తప్ప ఓట్లు పడని దుస్థితికి రాజకీయం చేరిందని సీనియర్ నాయకులు వాపోతున్నారు. మద్యం, మాంసం పంపిణీలతో పరిమితమవకుండా పోలింగ్ ముందు రోజుల్లో నగదు, మద్యం పంపిణీ,చీరలు వంటి పంపకాలు తప్పవని చెబుతున్నారు. ఓపెన్ కేటగిరీ, బీసీ రిజర్వేషన్లు అయినచోట్ల కొన్ని రాజకీయ ప్రతిష్టగలిగినచోట్ల పోటీచేస్తున్న నాయకులు భారీగా ఖర్చుకు సిద్ధమైనట్లు గ్రామాల్లో చర్చసాగుతోంది.మొత్తంగా ఏ పార్టీ అభ్యర్థి అయినా పోటీచేయాలంటే డబ్బును సొంతంగా సమకూర్చుకోవాల్సిందేనని తేల్చిచెబుతుండడంతో డబ్బుల్లేకుండా పార్టీల్లో పనిచేస్తున్న నాయకులు డైలమాలో పడి, అవకాశాలు వదులుకో వాల్సిన పరిస్థితి ఏర్పడిందని సీనియర్లు, దీర్ఘకాలంగా రాజకీ యాల్లో ఉన్నవారు వాపోతున్నారు.

## సింగరేణి 2025-26 బొగ్గు టార్గెట్ 72 మిలియన్ టన్నులు

-ఓసీపీ ల ద్వారా 65 మిలియన్ టన్నులు
-అండర్ గ్రౌండ్ ద్వారా 70 మిలియన్ టన్నులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో 2025-26 వ ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ 01వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని యాజమాన్యం నిర్దేశించింది. సింగరేణి లో ఓసీపీలు,అండర్ గ్రౌండ్ లు ఉన్నాయి. అడ్రియాల ఏరియా ద్వారా 15 లక్షల టన్నులు, బెల్లంపల్లి ఏరియా ద్వారా 40 లక్షల టన్నులు, మందమర్రి ఏరియా ద్వారా 32.80 లక్షల టన్నులు, శ్రీరాంపూర్ ఏరియా ద్వారా 64.30 లక్షల టన్నులు, భూపాలపల్లి ఏరియా ద్వారా 46 లక్షల టన్నులు, కొత్తగూడెం ఏరియా ద్వారా 170.50 లక్షల టన్నులు, ఇల్లందు ఏరియా ద్వారా 45 లక్షల టన్నులు, మణుగూరు ఏరియా ద్వారా 119 లక్షల టన్నులు, ఆర్జీ-1 ఏరియా ద్వారా 43.70 లక్షల టన్నులు, ఆర్జీ-2 ఏరియా ద్వారా 98.70 లక్షల టన్నులు, ఆర్జీ-3 ఏరియా ద్వారా 45 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను కేటాయించారు.- రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాదించాలి
-సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ప్రతి ఉద్యోగి రక్షణ తో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలని, ఉత్సాహంగా పని చేయాలని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు ఎల్.వి.సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, మోకాళ్ళ తిరుమలరావు లు పిలుపునిచ్చారు.

## ఛలో సమాచారభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య, బాపూరావు

**సూర్య కొత్తపల్లి ,కరీంనగర్ రూరల్**

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరి ంచాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తలపెట్టిన చలో సమా చార భవన్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు నల్లగొండ సత్తయ్య కుడుతాడి బాపూ రావులు కోరారు. శనివారం కరీంనగర్ ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్న జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇళ్లస్థలాల ఊసే లేదని, ఆరోగ్య భీమా పథకం అటకెక్కిందన్నారు. చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయన్నా రు. కొత్త అక్రెడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలన్నారు. సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరహా పత్రికలను ఆదుకో వాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్నారు. అడ్వర్టయిజ్మెంట్ ల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి. ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ ఒకటిన జరిగే ధర్నాలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రభుత్వం సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి ఆల్ రిటైర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య కోరారు. సెంటినరీకాలనీలోని రాణి రుద్రమ దేవి స్టేడియంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో విశ్రాంత ఉద్యోగుల ఎదుర్కొంటున్న పలు సమస్యలైన పెన్షన్ పెరుగుదల, అన్ లిమిటెడ్ మెడికల్ వసతి, గృహ వసతి, ఫ్రీ బస్ సౌకర్యం ఇంకా అనేక సమస్యల పై చర్చించి యాజమాన్యం, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్రాంత ఉద్యోగుల గెలుపు కోసం ప్రతి విశ్రాంత ఉద్యోగి అండగా నిలవాలని తీర్మానించడం జరిగింది. 2025 డిసెంబర్ 29న వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం సెంటినరీకాలనీ లో నిర్వహించి భవిష్యత్ కార్యక్రమాల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సింగరేణి ఆల్ రిటైర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య, ఉపాధ్యక్షులు వేగోళపు మల్లయ్య, చెలుకల జవహర్, ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, ట్రెజరర్ వంగ రాజసమ్మయ్య, జాయింట్ సెక్రటరీ తోట మొండయ్య, నాయకులు మహమ్మద్ రఫీ, పాముల శేషగిరి, కె.మహేందర్, రామిడి వెంకటేశ్వర్లు, చిట్టవేన రాజేశం, మాస లక్ష్మయ్య, ఎండి.సలీం, నూనె రాజేశం, ఐలయ్య, కొండ సమ్మయ్య , కె.శ్రీనివాస్ రెడ్డి, కటకం సుగుణాకర్, కొండపల్లి మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ మీట్ కు ఎంపికైన వినీత్

**సూర్య, హుజురాబాద్**

గుజరాత్ రాష్ట్రంలోని రాజ్ కోట్ లో త్వరలో జరగ నున్న ఆల్ ఇండియా హాకీ పోలీస్ మీట్ లో హుజు రాబాద్ పట్టణానికి చెందిన హాకీ క్రీడాకారుడు మోట పోతుల వినీత్ ఎంపికయ్యాడు. డిసెంబర్ 4వ తేది నుండి 15 వ తేది వరకు రాజ్ కోట్ లో జరగనున్న ఆల్ ఇండియా హాకీ పోలీస్ మీట్ లో హైదరాబాద్ స్పెషల్ అర్మడ్ రిజర్వులో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మోట పోతుల వినీత్ పోలీస్ టీం తరపున హాకీ ఆడనున్నాడు. కాగా మోటపోతుల వినీత్ హాకీ లో అత్యంత ప్రతిభావంతుడైన క్రీడాకా రుడుగా పేరు పొందాడు. మన రాష్ట్రం తరపున జాతీయ స్థాయి హాకీ పోటీలలో ఇప్పటి వరకు 18 సార్లు పాల్గొన్నాడు. ఆల్ ఇండియా పోలీస్ హాకీ మీట్ కు రెండవసారి ఎంపికయ్యాడు. వినీత్ తండ్రి రమేష్, సోదరులు వినయ్, విక్రమ్, విపుల్ లు కూడా హాకీ క్రీడాకారులు కావడం విశేషం.

## బిజెపి లో చేరిన బిఆర్ఎస్ పాక్స్ డైరెక్టర్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన బారస పార్టీకి చెందిన నాంపల్లి శ్రీధర్ ను శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వేంకటేశ్వర రావు,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల రెడ్డి, బద్రి సత్యం, పిడుగు ఆనంద రెడ్డి, గాంధారి శ్రీనివాస్, కాశోజీ ప్రతాప్, తెడ్డు మహేష్,సునీల్, భూమెష్,గంగాధర్ తదితరులు ఉన్నారు.

## 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఏపిఎ డివిజన్ అడ్రియాల గనిలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్(1630/1982) ఉపాధ్యక్షుడు ఆకునూరి బాలంకూస్ ఆధ్వర్యంలో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గనిలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అడ్రియాల గని మేనేజర్ హస్తి పెంచలయ్య చేతుల మీదుగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు వాల్ పోస్టర్స్ ఆవిష్కరించి ఉద్యోగులకు భారత రాజ్యాంగం గ్రంథాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ గంగాధర్ రెడ్డి, ప్రాతినిధ్య యూనియన్ ఫిట్ సెక్రటరీ శర్వన్, వెంటిలేషన్ ఆఫీసర్ సమంత్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ కటకం కమలాకర్, అండర్ మేనేజర్ లు అనిల్, శ్రీనివాస్, సామ్ సన్, రిలే-ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన న్యాయవాది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కనుక వంశీ కిరణ్

**సూర్య కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**



లక్ష్మీపూర్ సర్పంచ్ స్థానానికి ఉన్నత విద్యావంతుడు ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కనకం వంశీ కిరణ్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నామినేషన్ బయలు దేరారు. పెద్ద ఎత్తున జన సందోహం మధ్య బయలుదేరి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడును ఆయన నాకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలి

-ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో సివిల్ విభాగంలో డిజిఎం గా విధులు నిర్వహిస్తున్న జి.ధనంజయ శనివారం ఏజిఎంగా పదోన్నతి పొంది అదే రోజు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనను ఆర్జీ-2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిఎం బండి వెంకటయ్య, ఎస్ఓటు జీఎం రాముడు, అధికార ప్రతినిధి అరవింద్ రావు లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. జిఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ సుమారు 36 సంవత్సరాలు సుదీర్ఘకాలం సింగరేణి సంస్థ లో విధులు నిర్వహించి, క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందిన ధనుంజయ గారు చేసిన పనులను గుర్తుచేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియూసి ఆర్జీ-2 బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సివిల్ డీజీఎం బాల్ రెడ్డి, ఐఈడీ డిజిఎం చక్రవర్తి, ఫైనాన్స్ డీజీఎం రామచంద్ర, క్వాలిటీ డిజిఎం సుభాష్, అఫిషియేట్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ సురేష్ బాబు, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, డివైపిఎం వంశీ, వేణు, ఎస్టేట్ ఆఫీసర్ సునీత, ఐటీ మేనేజర్ అశ్విని, అకౌంట్ ఆఫీసర్ శిరీష, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ మహేందర్, జూనియర్ ఇన్స్ట్రక్టర్ పీపీ రాజయ్య తో పాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, నాయకులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.